

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 220 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 18 డిసెంబర్ 2025 | వెల : 4/-



## తయారీ రంగంపై దృష్టి పెట్టాలి

- కేంద్రానికి రాహుల్ కీలక సూచన
- దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ
- టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారు
- ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉంది
- తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటింది



# కాంగ్రెస్‌దే పైచేయి

### మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి

- కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564
- భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134
- ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలుపు

హైదరాబాద్

తెలంగాణలో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతుదారులు పైచేయి సాధించారు. మొత్తం 4,158 స్థానాల్లో ఎక్కువ చోట్ల గెలిచి ఆధిక్యాన్ని చాటారు. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాల్‌పల్లి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, కామారెడ్డి, ఖమ్మం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. రాత్రి 7 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవాలతో కలిపి 1564, భారత రాష్ట్ర సమితి 756, భాజపా 134, ఇతరులు 339 సర్పంచ్ స్థానాల్లో గెలు పొందారు. మూడో దశ ఎన్నికల కోసం 182 మండలాల్లో మొత్తం 4,159 గ్రామ పంచాయతీలకు నోటిఫికేషన్ వెలువడగా... అందులో 11 సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 394 పదవులు ఏకగ్రీవమయ్యాయి. రెండు జీపీలలో ఎన్నికలపై న్యాయస్థానం స్టే విధించింది. మిగిలిన 3,752 సర్పంచి పదవులకు బుధవారం పోలింగ్ జరిగింది.



## 16 మంది మావోల అరెస్ట్

- మావోయిస్టు పార్టీ కీలక లేఖ
- ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్‌లో 16 మంది అరెస్ట్
- అరెస్టులకు ఖండించిన మావోయిస్టు పార్టీ
- అధికార ప్రతినిధి జగన్ పేరుతో మావోయిస్టుల లేఖ

## వాయు కాలుష్యం ఆరోగ్యంపై ప్రభావం

- వాయు కాలుష్యం పీఎం 2.5
- లంగ్ కేన్సర్, అకాల మరణాల ముప్పు
- ముసురుకుంటున్న కాలుష్య మేఘాల కారణంగా అనే రోడ్డు ప్రమాదాలు, ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా నమోదు



# 24 గంటల్లో వారికి వివరాలు ఇవ్వండి

- జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై తీర్పు రిజర్వ్
- పరిపాలనా సౌలభ్యం కోసమే జీహెచ్‌ఎంసీలో మున్సిపాలిటీల విలీనం జరిగిందన్న ఏజీ
- ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు



హైదరాబాద్

జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణను ముగించింది. విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది. డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్? కూడా ఇవ్వాలని సూచించింది. 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలని జీహెచ్‌ఎంసీకి ఆదేశాలిచ్చింది. ఈ వివరాలు ఇచ్చాక రెండు రోజుల్లోపు పిటిషనర్లు అభ్యంతరాలను తెలపాలని హైకోర్టు ఆదేశించింది. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనలో నిబంధనలు పాటించలేదంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భౌగోళిక అంశాలు పరిగణనలోకి తీసుకోలేదని, ఒక డివిజన్ మరో డివిజన్ మధ్య జనాభాలో తేడా 10 శాతం కంటే ఎక్కువ ఉండొద్దని చట్టం చెబుతున్నా అధికారులు పట్టించుకోలేదని పిటిషనర్ల తరఫు - మిగతా 3లో

## ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు..



- బంగ్లా హైకమిషనర్‌కు భారత్ సమన్లు..
- భారత దౌత్య కార్యాలయానికి ఇటీవల బెదిరింపులు
- 'సెవెన్ సిస్టర్స్'ను ఒంటరి చేస్తామని బంగ్లా నాయకుడి వ్యాఖ్యలు
- ఢిల్లీలోని హైకమిషనర్ రియాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసిన భారత్

# హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- ప్రత్యేక విమానంలో హకీంపేటకు చేరుకున్న రాష్ట్రపతి
- స్వాగతం పలికిన గవర్నర్, మంత్రులు
- ఈ నెల 22 వరకు హైదరాబాద్‌లో ఉండనున్న రాష్ట్రపతి



హైదరాబాద్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్ చేరుకున్నారు. ఆమె ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క స్వాగతం పలికారు. ఆమె డిసెంబర్ 22 వరకు హైదరాబాద్‌లో ఉంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పలుచోట్ల ట్రాఫిక్ నిబంధనలు వర్తిస్తాయి. రేపు రాష్ట్రపతి నిలయంలోనే ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో - మిగతా 3లో



## ఇథియోపియాలో 'వందేమాతరం'

- పులకించిపోయిన ప్రధాని మోదీ
- ఇథియోపియా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ
- మోదీ గౌరవార్థం విందు ఏర్పాటు చేసిన ఇథియోపియా ప్రధాని
- విందులో 'వందేమాతరం' ఆలపించిన స్థానిక గాయకులు
- సంతోషం వ్యక్తం చేస్తూ చప్పట్లతో అభినందించిన ప్రధాని
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

# పార్టీ మారినట్లు ఆధారాల్లేవు

- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పు
- ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేత
- మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు



హైదరాబాద్

రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కీలక తీర్పునిచ్చారు. ఐదు గురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు. వారిపై అనర్హత వేటు వేసేందుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ మారినట్లు సరైన ఆధారాలు చూపలేదని తీర్పు సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కడియం శ్రీహరి, - మిగతా 3లో

# తయారీ రంగంపై దృష్టి పెట్టాలి

**న్యూఢిల్లీ :** జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు.



ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. రాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్ (%ూ్రా%), లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

# ఇథియోపియాలో 'వందేమాతరం'

ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో భాగంగా ఇథియోపియాలో పర్యటిస్తున్నారు. జోర్డాన్ పర్యటన ముగించుకుని ఇథియోపియా చేరుకున్న ఆయనకు అక్కడ అరుదైన, మర్చిపోలేని స్వాగతం లభించింది. 15 ఏళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటిస్తున్న భారత ప్రధానికి గౌరవ సూచకంగా ఇథియోపియా గాయకులు భారత జాతీయ గీతం 'వందేమాతరం' ఆలపించారు. ఈ అద్భుత ప్రదర్శనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్.. ప్రధాని మోదీ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక గాయకులు 'వందేమాతరం' గీతాన్ని ఎంతో శ్రావ్యంగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. తమ దేశానికి వచ్చిన భారత ప్రధానికి ఈ విధంగా స్వాగతం పలికారు. ఈ పరిణామంతో పులకించిపోయిన ప్రధాని మోదీ.. గాయకుల ప్రదర్శనను చప్పట్లతో అభినందించారు.

భారతదేశానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో విదేశీ గడ్డపై ఈ గీతాన్ని ఆలపించడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.



ఈ అరుదైన ఘట్టం ఇరు దేశాల మధ్య సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలిచింది.


### ప్రధాని మోదీకి ఇథియోపియా అత్యున్నత పురస్కారం

ఇథియోపియాలో పర్యటిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అపూర్వ గౌరవం దక్కింది. అక్కడి ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' తో సత్కరించింది. అడీస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. ప్రధాని మోదీని అవార్డుతో సత్కరించారు. ప్రధాని మోదీ జోర్డాన్ పర్యటనను ముగించుకొని మంగళవారం ఇథియోపియా రాజధాని అడీస్ అబాబాకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పర ప్రయోజనకరమైన విస్తృతస్థాయి ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. అంతకుముందు జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.

వచ్చే ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధం విలువ రెట్టింపై 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం ప్రధాని మోదీ వ్యక్తంచేశారు. భారత ఆర్థిక పురోగతిలో పాలుపంచుకొని లబ్ధి పొందాల్సిందిగా జోర్డాన్ వాణిజ్య సంస్థలకు ఆయన ఆహ్వానం పలికారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో కలిసి ద్వైపాక్షిక వాణిజ్య వేదికపై ప్రసంగించారు. యువరాజు హుసేన్‌తోపాటు జోర్డాన్ వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వాయు కాలుష్యం ఆరోగ్యంపై ప్రభావం

దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో వాయుకాలుష్యం భూతం వేయి కాళ్లతో విస్తరిస్తోంది. రోజురోజుకూ పెనుభూతంలా మారుతున్న కాలుష్యం కారణంగా వాయు నాణ్యత రికార్డ్ స్థాయిల్లో క్షీణిస్తోంది. డబ్ల్యూహెచ్వో నివేదిక కంటే 18 రెట్లు ఎక్కువగా ఢిల్లీలోని సూక్ష్మ కణిక పదార్థం 2.5 గా ఉందని అంచనా. ఫలితంగా ఢిల్లీలో రోగాలతో ఆస్పత్రుల్లో చేరుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ముసురుకుంటున్న కాలుష్య మేఘాల కారణంగా అనే రోడ్డు ప్రమాదాలు, ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా నమోదవుతున్నాయి. తీవ్రమైన దగ్గు, ఊపిరాడకపోవడం, ఊపిరితిత్తుల పనితీరు బలహీనం కావడం ఇలాంటి సమస్యలతో పాటు,అకాల మరణాలకు దారితీస్తుంది. ఢిల్లీ కాలుష్యంతో లంగ్ క్యాన్సర్ ముప్పు ఉందని శాస్త్రీయ పరిశోధనలలో వెల్లడైంది. పీఎం 2.5, నైట్రోజన్ డయాక్సైడ్ నేరుగా ఊపిరితిత్తుల్లోకి చేరడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పీఎం 2.5 పెరుగుదలతో లంగ్ క్యాన్సర్ ముప్పు 14శాతం పెరుగుతుందని డబ్ల్యుహెచ్‌వో నివేదిక ద్వారా తెలుస్తోంది. ఎక్కువసేపు బయట పని ప్రదేశంలో ఉంటున్న యువతీ యువకులపై ఇది మరింత తీవ్ర ప్రభావం చూపుతోంది.



### వాయు కాలుష్యం ఆరోగ్యం పై ప్రభావం

వాయు కాలుష్యానికి స్వల్ప మరియు దీర్ఘకాలికంగా గురికావడం వల్ల స్ట్రోక్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, ట్రాకియా, బ్రోంకస్ ,ఊపిరితిత్తుల క్యాన్సర్‌లు, తీవ్ర ఆస్తమా ,దిగువ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు లాంటి పలు వ్యాదులు వస్తాయి. వాయు కాలుష్యానికి గురికావడంవల్ల టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం, దైహిక వాపు, అల్జీమర్స్ వ్యాధి , చిత్తవైకల్యానికి దారి తీయవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊబా) తేల్చింది. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వాయు కాలుష్యాన్ని, ముఖ్యంగా ఖఓ2.5ని క్యాన్సర్‌కు ప్రధాన కారణంగా వర్గీకరించింది. దీర్ఘకాలికంగా ఈ కాలుష్యం బారిన పడితే శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుందని, ఇది ఇప్పటికే ఉన్న అనారోగ్య పరిస్థితులనుమరింత తీవ్రతరం చేస్తుందని మరొక ప్రపంచ సమీక్ష కనుగొంది.

ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న పిల్లలు,కౌమారదశలో ఉన్న వారిపై మరింత హానికరమైన ప్రభావం ఉటుంది. వాయు కాలుష్యం బాల్యంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. జీవితంలో తరువాతి కాలంలో వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

### ఇఇం లెక్కలు

యూరోపియన్ ఎన్విరాన్‌మెంట్ ఏజెన్సీ తాజా అంచనాల ప్రకారం సూక్ష్మ కణ పదార్థం ఆరోగ్యానికి గణనీయ మైన ప్రభావాలను కలిగిస్తూనే ఉంది. 2021లో, ప్రపంచ ఆరోగ్య సంస్థ వాయు కాలుష్యం మానవ ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తుందో చూపించే తాజా శాస్త్రీయ ఆధారాలను క్రమబద్ధంగా సమీక్షించిన తర్వాత కొత్త గాలి నాణ్యత మార్గదర్శకాలను ప్రచురించింది. దీని ప్రకారం 2050 నాటికి గాలి, నీరు మరియు నేల కాలుష్యాన్ని ఆరోగ్యానికి మరియు సహజ పర్యావరణ వ్యవస్థలకు హానికరం కాని స్థాయికి తగ్గించడానికి ఒక దార్శనికతను నిర్దేశించింది. దీంతోపాటు జీరో పొల్యూషన్ యాక్షన్ ప్లాన్ 2030కి లక్ష్యాలను నిర్దేశించింది.

2005తో పోలిస్తే వాయు కాలుష్యం (అకాల మరణాలు) ఆరోగ్య ప్రభావాలను 55శాతం కంటే ఎక్కువ తగ్గించడం.

2005తో పోలిస్తే జీవవైవిధ్యానికి ముప్పుగా మారుతున్న ఈయూ పర్యావరణ వ్యవస్థల వాటాను 25శాతం తగ్గించడం. యూరోపియన్ ఎన్విరాన్‌మెంట్ ఏజెన్సీ అంచనా ప్రకారం 2023లో, పట్టణ జనాభాలో 94.4శాతం మంది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ఆరోగ్య ఆధారిత మార్గదర్శక స్థాయి కంటే ఎక్కువ సూక్ష్మ కణాల సాంద్రతలకు గురయ్యారు.27 ఇఇ సభ్య దేశాలలో 182,000 అకాల మరణాలు సంభవించాయి.

### ముప్పు గుప్పిట్లో హైదరాబాద్

మరోవైపు ఢిల్లీ నగరం మాత్రమే కాదు హైదరాబాద్‌లో కూడా కాలుష్యం తీవ్రంగానే ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో వాయుకాలుష్యంతో పాటు, నీటి కాలుష్యం, శబ్ద, ఆహార కాలుష్యం ఇలా పలు రకాలతో కూడిన కాలుష్య భూతం నగరవాసుల పాలిట ప్రమాదకరంగా పరిణమించి ప్రమాద ఘంటికలను మోగిస్తోందని, అప్రమత్తంగా ఉండాల ని పర్యావరణ వేత్తలు, కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఇక 10 గంటల ముందే చార్ట్ ప్రిపరేషన్

భారతీయ రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రైలు బయల్దేరడానికి 10 గంటల ముందే రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన చార్ట్ ప్రిపరేషన్ షెడ్యూల్‌ను రైల్వేబోర్డు అప్‌డేట్ చేసింది. ప్రస్తుతం రైలు బయల్దేరడానికి నాలుగు గంటల ముందుగా రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ చేస్తున్నారు. ఆఖరి నిమిషంలో చార్ట్ ప్రిపేర్ కావడం వల్ల టికెట్ కన్ఫార్మ్ కాని ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాబట్టి 10 గంటల ముందే చార్ట్ ప్రిపేర్ చేయడం వల్ల ప్రయాణికులు.. ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసుకోవడానికి వీలవుతుందని రైల్వే శాఖ భావించింది. ఈ నేపథ్యంలోనే 10 గంటల ముందే చార్ట్ ప్రిపేర్ చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త టైమింగ్స్ ప్రకారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బయల్దేరే రైళ్లకు తొలి చార్ట్‌ను ముందు రోజు రాత్రి 8 గంటలకల్లా రూపొందించాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 2.01 గంటల నుంచి రాత్రి 11.59 గంటల వరకు, అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు బయల్దేరే రైళ్ల తొలి చార్టును కనీసం 10 గంటల ముందు రూపొందించనున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం చార్టుల తయారీకి సత్వరమే చర్యలు తీసుకోవాలని అన్ని జోనల్ కార్యాలయాలకు లేఖ రాసింది.



### 16 మంది మావోల అరెస్ట్



ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్‌లో 16 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయడంపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఈ అరెస్టులను ఖండిస్తూ కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. కకర్ బుడ్డి, బాబ్జీ పేట్ గ్రామాల సమీపంలో నిరాయుధంగా ఉన్న తమ వారిని అరెస్ట్ చేశారని లేఖలో ఆరోపించింది. ఈ చర్య తెలంగాణలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వాతావరణానికి ఎదురుదెబ్బ అని పేర్కొంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఫాసిస్టు బీజేపీ రూపొందించిన 'కగార్' యుద్ధానికి మద్దతు ఇవ్వొద్దని ఈ లేఖ ద్వారా మావోయిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'మావోయిస్టు ముక్త్', 'ప్రతిపక్ష ముక్త్' లక్ష్యాలతో ఈ యుద్ధాన్ని అమలు చేస్తోందని విమర్శించింది. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్, ఏక్ చునావ్, ఏక్ పార్టీ' వంటి నినాదాలతో దేశంలోని ఇతర పార్టీలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించింది. ఎన్నికల కమిషన్, కోర్టులు, సీబీఐ, ఎన్ఐఏ వంటి రాజ్యాంగ సంస్థలను కేంద్రం తన ఆధీనంలో పెట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, దీనికి బీహార్ ఎన్నికలే తాజా ఉదాహరణ అని లేఖలో పేర్కొంది. బీజేపీ విధానాలు కేవలం కార్పొరేట్లకు మాత్రమే మేలు చేస్తున్నాయని విమర్శించింది. తెలంగాణలో ప్రశాంత వాతావరణం కొనసాగేలా చూసేందుకు ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

### ఈశాన్య రాష్ట్రాలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు



ఈశాన్య రాష్ట్రాలపై బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్సీపీ) నాయకుడు హస్నాత్ అబ్దుల్లా ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంపై భారత్ చర్యలకు ఉపక్రమించింది. బంగ్లాను అస్థిరపరిస్తే.. సెవన్ సిస్టర్స్ (7 ఈశాన్య రాష్ట్రాలు)ను ముక్కలు చేస్తామని బహిరంగంగా హెచ్చరించారు హస్నాత్ అబ్దుల్లా. ఈ విషయమై ఆ దేశ హైకమిషనర్ మహ్మద్ రియాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు వచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించింది ఇండియా. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. బంగ్లాదేశ్‌లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై హమీదుల్లా ముందు ఆందోళన వ్యక్తం చేసింది భారత విదేశాంగ శాఖ. ఢాకాలోని ఇండియన్ ఎంబస్సీపై బంగ్లాదేశీయులు బెదిరింపులకు పాల్పడటాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. బంగ్లాలో ఇటీవల జరిగిన సంఘటనలకు సంబంధించి ఇండియాపై తప్పుడు కథనాలను పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ఘటనలకు సంబంధించి తాత్కాలిక ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించకపోవడం లేదా సరైన ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరమని భావిస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. భారత్.. బంగ్లాదేశ్‌తో సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఆ దేశంతో శాంతి, స్థిరత్వాన్ని కోరుకుంటు న్నామని.. శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు గుర్తు చేసింది. తాత్కాలిక ప్రభుత్వం తన దౌత్య బాధ్యతలకనుగుణంగా బంగ్లాలోని భారత మిషన్లు, పోస్టుల భద్రతను నిర్ధారించాలని ఆశిస్తున్నట్టు స్పష్టం చేసింది ఇండియా. కాగా.. గతేడాది విద్యార్థుల ఆందోళన తర్వాత బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా రాజీనామా చేశారు. నాటి నుంచి భారత్- బంగ్లా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి నాయకులు పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే.. వీటిని ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది భారత్.

### బీజేపీ నేతలు మిస్సింగ్.. డ్రగ్స్ రవాణా కేసులో పోలీసులు అరెస్ట్



**కోల్‌కతా:** ఇద్దరు బీజేపీ నేతలు అదృశ్యమయ్యారు. దీంతో వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా చేయడంతో ఆ ఇద్దరు బీజేపీ నేతలను అరెస్ట్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దిన్‌హటకు చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ బర్మాన్, మరో నేత అశుతోష్ రే మంగళవారం అదృశ్యమయ్యారు. పాత రాజకీయ కేసులో విచారణ కోసం కోర్టుకు హాజరైన తర్వాత కనిపించలేదని కృష్ణ బర్మాన్ కుటుంబం తెలిపింది. పోలీసులు వారిని అక్రమంగా నిర్బంధించినట్లు ఆరోపించింది. దీంతో ఇది రాజకీయ వివాదానికి దారి తీసింది. కాగా, ఇద్దరు బీజేపీ నేతల మిస్సింగ్‌పై పోలీసులు బుధవారం క్లారిటీ ఇచ్చారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించి కృష్ణ బర్మాన్, అశుతోష్ రేను అరెస్టు చేసినట్లు తెలిపారు. బంగ్లాదేశ్ సరిహద్దు వైపు స్కూటర్‌పై వెళుతుండగా సీతాయ్‌లోని సాగర్‌డిఘి వంతెన ప్రాంతంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. వారి వద్ద లభించిన 55 గ్రాముల యాబా మాత్రలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. మరోవైపు బుధవారం ఉదయం కూచ్ బెహార్‌లోని ఎన్డీపీఎస్ కోర్టులో ఇద్దరు నిందితులను హాజరుపరిచినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. అయితే తమ పార్టీ నేతలను తప్పుడు కేసులో పోలీసులు ఇరికించారని బీజేపీ ఆరోపించింది.

# గీతంపై సర్కారు కోర్టు తలంటు



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ యూనివర్సిటీ 2008 నుండి అంటే గత 17 ఏళ్లుగా సుమారు రూ. 118 కోట్ల కరెంట్ బిల్లు బకాయి పడటంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యుత్ శాఖ ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ వర్సిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక, అధికారుల తీరును తప్పుపట్టారు. సామాన్యులు వెయ్యి రూపాయలు కట్టకపోతే కనెక్షన్ కట్ చేసే అధికారులు, వర్సిటీకి ఇన్ని ఏళ్లుగా ఎందుకు వెసులుబాటు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భారీ బకాయిలపై పూర్తి వివరాలతో సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థ గీతం డీమ్డ్ యూనివర్సిటీ విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంలో తీవ్ర వివాదంలో చిక్కుకుంది. గత 17 ఏళ్లుగా అంటే 2008 నుండి ఈ విద్యాసంస్థ ఒక్క రూపాయి కూడా విద్యుత్ బిల్లు చెల్లించలేదని వెల్లడి కావడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విస్మయం వ్యక్తం చేసింది. సుమారు రూ. 118 కోట్ల విద్యుత్ బకాయిలు పేరుకుపోవడమే కాకుండా.. అధికారులు దీనిపై మెతక వైఖరి ప్రదర్శించడంపై హైకోర్టు తీవ్రంగా మండిపడింది. ఈ కేసును విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సామాన్య పౌరులు కేవలం వెయ్యి రూపాయల బిల్లు చెల్లించకపోయినా.. కనికరం లేకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తున్న అధికారులు.. ఇన్ని కోట్లు బకాయి ఉన్న వర్సిటీపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గీతం యూనివర్సిటీకి అదనంగా ఏమైనా ప్రత్యేక వెసులుబాటు ఉందా? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు మిన్నకుండిపోయారా? అని నిలదీశారు. 2008 నుండి అంటే దాదాపు మూడు వేర్వేరు ప్రభుత్వాలు మారినా, ఈ బకాయిల వసూలు ప్రక్రియ జరగకపోవడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. నోటీసులను సవాల్ చేసిన గీతం వర్సిటీ. ఇటీవల టీజీఎస్పీడీసీఎల్ అధికారులు వర్సిటీకి రూ. 118 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీ చేయడంతో.. ఆ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. అయితే, సుదీర్ఘకాలంగా బిల్లులు చెల్లించకపోవడాన్ని సమర్థించుకోవడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఉదంతంపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ దాఖలు చేయాలని, సూపరింటెండింగ్ ఇంజనీర్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలని జస్టిస్ ఆదేశించారు. ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏటా ఆడిటింగ్ జరిగే క్రమంలో ఇన్ని కోట్ల బకాయిలు అధికారుల కంటపడకపోవడం వెనుక లోతైన లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయని ఛార్జీలు పెంచుతున్న తరుణంలో.. ఇలాంటి భారీ సంస్థల నుండి బకాయిలు వసూలు చేయడంలో వైఫల్యం చెందడంపై ప్రజల నుండి కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. హైకోర్టు జోక్యంతోనైనా ఈ భారీ బకాయిలు ప్రభుత్వ ఖజానాకు చేరుతాయో లేదో వేచి చూడాలి.

# జనం బాటలో కనిపించని జనం






**కరీంనగర్ :** కల్వకుంట్ల కవిత.. తెలుగు రాష్ట్రాలకు పరిచయం అక్కరలేని పేరు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురుగా, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు తర్వాత దేశమంతటికీ సుపరిచితం అయ్యారు. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. పార్టీలో ఉంటూ సొంత పార్టీ నేతలపైనే అవినీతి ఆరోపణలు, విమర్శలు చేయడంతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయారు. ఇప్పుడు తెలంగాణ జాగృతి పేరుతో జనం బాట చేస్తున్నారు. కానీ ఇందులో జనం కనిపించడం లేదు. దీంతో కవిత మరో షర్మిల అవుతుంది అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ తరుణంలో కవిత కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్‌కు వీడ్కోలు చెప్పిన కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత 2029 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించి ఊహాగానాలకు బలం చేకూర్చింది. ఎక్స్ వేదికగా నిర్వహించిన 'ఆస్క్ కవిత' సెషన్‌లో పార్టీ పేరు, లక్ష్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి మాట్లాడారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త రాజకీయ ఉద్యమాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. 'పార్టీ పేరు ప్రజలు సూచించినట్టుగానే పెడతాం' అని కవిత స్పష్టం చేసింది. మహిళలు, యువతకు రాజకీయ అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యం. స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ రక్షణలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని హామీ. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కవిత తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వైఫల్యంతో లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యలు, ఫార్మాసిటీ భూముల్లో 'ఫ్యూచర్ సిటీ' డ్రామా, సింగరేణి నిర్లక్ష్యం, ఈస్ట్ జోన్ మౌలిక సదుపాయాల లోపాలను ప్రస్తావించారు. జాగృతి సభ్యత్వ కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించింది. ఫార్మాసిటీ రైతులకు మద్దతుగా త్వరలోనే పోరాటం చేస్తానని హెచ్చరించింది. సింగరేణి కార్మికుల సమస్యలపై హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాడతామని స్పష్టం చేశారు. హైదరాబాద్ వెస్ట్‌కు ప్రాధాన్యత ఇచ్చి ఈస్ట్‌ను విస్మరించారని ఆరోపణ. ఈ విమర్శలు కాంగ్రెస్‌లో కొంపవైన ఆందోళన కలిగించాయి. నెటిజన్ల ప్రశ్నలకు సరదాగా అభిమాన హీరో ఎవరు అని అడిగారు. స్పందించిన కవిత మెగాస్టార్ చిరంజీవి అభిమాని అయినప్పటికీ, రామ్ చరణ్ వినయవంతుడు, సూపర్ డాన్సర్ అని ప్రశంసించింది. చిన్నతనంలో ఎర్రమంజిల్‌లో గడిపిన క్షణాలు అత్యంత ఆనందకరమైనవని గుర్తుచేసింది. కవిత ప్రకటన బీఆర్ఎస్‌లో కలవరం రేపింది. 2029 వరకు తెలంగాణ జాగృతి బలపడితే కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనుంది. మహిళా?యువత ఫోకస్‌తో కొత్త ఓటు బ్యాంక్ ఏర్పాటవుతుందని విశ్లేషకులు అంచనా.

# ఫిబ్రవరి తర్వాత మూసీ పనులు



**కరీంనగర్ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవం తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది ఉగాది నుంచి పనులను స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ ఉన్నట్టు వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలుగు సంవత్సరాది రోజున పనులకు శంకుస్థాపన చేసి, మొదటి దశను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన భూ సేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియలు ఒకేసారి ముందుకు సాగుతున్నాయి. మూసీ పునరుజ్జీవానికి అవసరమైన కీలక నిధుల అంశంలో కూడా స్పష్టత వస్తోంది. ఈ ప్రాజెక్టుకు రుణం అందించేందుకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏడీబీ) అంగీకారం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మిగతా ప్రక్రియలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు అధిరారులు. మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్జాతీయంగా అమలులో ఉన్న నమూనాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర అధికారులను కొరియా, జపాన్ వంటి దేశాలకు పంపారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మూసీ పునరుజ్జీవాన్ని రాష్ట్ర అభివృద్ధి దృష్టికోణంలో కీలకంగా పరిగణిస్తున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీ అభివృద్ధి చేపట్టాలని నిర్ణయించగా, తొలి దశలో 9 కిలోమీటర్ల పరిధిలో పనులు చేపట్టనున్నారు. దీనికి సంబంధించిన డీపీఆర్‌ను ఈ నెలాఖరుకల్లా సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డీపీఆర్ పూర్తయ్యాక ఆయా పనులకు అవసరమైన వ్యయ అంచనాలను అధికారులు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నారు. తొలి దశలో లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ ప్రాంతంలో ప్రత్యేక పనులు చేపట్టనున్నారు. మహాత్మా గాంధీకి సంబంధించిన భారీ విగ్రహం, ఆయన బోధనలను తెలియజేసే మ్యూజియం, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, మూసీ వెంట రవాణా సౌకర్యాలు కల్పించే రహదారి నిర్మాణం వంటి అంశాలు ఈ దశలో ఉన్నాయి. ఇవన్నీ డీపీఆర్‌లో చేర్చనున్నారుఈ పనుల కోసం రక్షణ శాఖ పరిధిలోని దాదాపు 250 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే కొన్ని ప్రైవేటు భవనాలను స్వాధీనం చేసుకుని, ప్రభావితులకు పునరావాసం కల్పించే అంశాలనూ ప్రణాళికలో భాగం చేస్తున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత రుణ సేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించనున్నారు. తొలి దశ పనులకు సుమారు రూ. 4,100 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మొత్తాన్ని రుణంగా అందించేందుకు ఏడీబీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన వెంటనే రుణ మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. ఫిబ్రవరి చివరి నాటికి రుణ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉండగా, ఆ తర్వాత టెండర్లను పిలిచే యోచనలో ఉన్నారు. అన్ని ప్రక్రియలు అనుకున్నట్లు సాగితే వచ్చే ఉగాది నాటికల్లా మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులు ప్రారంభమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పనులను రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## పార్టీ మారినట్లు ఆధారాల్లేవు

-మొదటిపేజీ తరువాయి

దానం నాగేందర్, కాలె యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్ లు తమ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారారని, వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్‌కు కంప్లైంట్ ఇచ్చారు. ఈ విషయంలో స్పీకర్ ఆలస్యం చేస్తుండటంతో.. బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి పిటిషన్లపై పలు దఫాలుగా విచారించిన సుప్రీం ధర్మాసనం.. డిసెంబర్ 18వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్.. బుధవారం ఐదుగురు ఎమ్మె?ల్యేల కేసులో తీర్పును వెలువరించారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్‌కు సంబంధించిన పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ స్పష్టమైన తీర్పునిచ్చారు. పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు. ఇక, మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం నాడు తీర్పు వెలువరించనున్నారు స్పీకర్. మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది. వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు. వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారింది

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

-మొదటిపేజీ తరువాయి

బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

## 24 గంటల్లో వారికి వివరాలు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పునర్విభజనకి చెందిన మ్యాపులను సైతం పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదని వాదించారు. లంగర్‌హౌజ్‌తో పాటు శాలిబండ డివిజన్ పునర్విభజనపై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. హడావిడిగా డివిజన్ల పునర్విభజన చేశారని అందులో శాస్త్రీయత లోపించిందని పిటిషనర్ పేర్కొన్నారు. మేయర్, కార్పొరేటర్లకి డివిజన్ల పునర్విభజనపై కనీస సమాచారం లేదన్నారు. కొత్త డివిజన్లకు సంబంధించిన జనాభా వివరాలను జీహెచ్?ఎంసీ అధికారులు రహస్యంగా ఉంచుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జీహెచ్ఎంసీ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి పాలనా సౌలభ్యం కోసమే పరిధి పెంచారని వాదించారు. జనాభా, మ్యాప్ వంటి విషయాలపై కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చినట్లు అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు. పాలనాపరమైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పబ్లిక్ డొమైన్‌లో పెట్టలేదన్నారు. ఆ సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి మ్యాప్?, జనాభా వివరాలను పిటిషనర్లకి ఇవ్వకపోతే ఎక్కడి నుంచి సమాచారం సేకరిస్తామని ఏజీని ప్రశ్నించారు. డివిజన్ల పునర్విభజనపై ఇప్పటికే 3వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయని అవన్నీ ఒకే తరహాలో ఉన్నాయని ఏజీ తెలిపారు. ఆ విషయంపై పిటిషనర్లు ఇప్పటికే ఫిర్యాదు చేశారని వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. జీహెచ్?ఎంసీ సర్వసభ్య సమావేశంలో విలీనంపై : జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన శాస్త్రీయంగా జరపాలని మంగళవారం కాంగ్రెస్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో తమ అభిప్రాయాలను తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. డివిజన్ల పురనర్విభజనలో తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం ఇచ్చామన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ ఏ ప్రాతిపదికన విలీనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## కరీంనగర్‌లో అధికార ఎమ్మెల్యేలకు షాక్

**కరీంనగర్ :** ఎమ్మెల్యేలు రాజకీయంగా యాక్టివ్‌గానే ఉన్నప్పటికీ రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో వాళ్ళ సొంత గ్రామాలలోనే ఓటమిని చవిచూశారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు బలపరిన అభ్యర్థులు.. బీఆర్ఎస్, ఇతర పార్టీల అభ్యర్థుల చేతితో ఓటమి పాలయ్యారు. దీంతో ఎమ్మెల్యేలు స్థానిక అభ్యర్థుల ఎంపికపై సరిగ్గా దృష్టి పెట్టలేదని.. ఇప్పటికైనా వైఫల్యం ఎక్కడ జరిగిందో తెలుసుకొని.. సరిదిద్దుకోవాల్సి అవసరం ఉందనే చర్చ జరుగుతుంది. ఇదే అంశంపై అటు అధిష్టానం కూడా సీరియస్ అయినట్టు తెలుస్తోంది. ఇక సొంత నియోజకవర్గంలోనే అభ్యర్థులను గెలిపించుకోలేకపోయిన వారి జాబితా చూసుకుంటే.. ఉమ్మడి పాలమూరు జిల్లా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి.. తన పక్క ఊరు దన్వాడలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోలేక పోయింది. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిపై బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక దేవరకద్ర ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ సొంత ఊరు దమత్నాపూర్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. అక్కడ కూడా బిఆర్ఎస్ అభ్యర్థి 120 ఓట్లకు మెజార్టీతో కాంగ్రెస్‌పై గెలిచారు. అటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత గ్రామం రంగారెడ్డిగూడలో సైతం కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయారు. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సైతం ఇదే రకమైన పరిస్థితి ఉంది. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి షాక్ ఇచ్చారు సొంతూరు ప్రజలు. ఎమ్మెల్యే సొంతూరు పచ్చునూరులో ఒక్క ఓటుతో తేడాతో కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ మద్దతుదారు సర్పంచ్‌గా గెలిచారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ సొంతూరులో తన సోదరుడు ఓడిపోయాడు. అక్కడ బిఆర్ఎస్ మద్దతు పలికిన అభ్యర్థి గెలిచారు. ఇక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్వగ్రామం దుమ్ముగూడెం మండలం బండిరేవులో సైతం కాంగ్రెస్ ఓడిపోయింది. అక్కడ బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గెలిచారు. ఇలా చాలా ప్రాంతాల్లో తమ సొంత గ్రామ ప్రజలు ఇచ్చిన తీర్పు చూసి ఎమ్మెల్యేలు షాక్ అవుతున్నారు. ఇక మూడవ విడతలో అయినా ఇలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యేలకు పీసీసీ ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్ స్థానాలు ఓడిపోవడంతో ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారని చర్చ జరుగుతోంది

## ఆగని పైరసీ...

**హైదరాబాద్ :** ఐబొమ్మ రవిపై పోలీసులు 4 రకాల కేసులు నమోదు చేశారు. ఇప్పటికే అతన్ని రెండుసార్లు కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించారు. అది ఏమాత్రం చాలలేదని చెబుతూ.. మళ్లీ కస్టడీ కోరారు. దాంతో కోర్టు.. 4 కేసుల్లోనూ కస్టడీకి అనుమతించింది. ఒక్కో కేసుకూ 3 రోజుల చొప్పున.. 12 రోజులు కస్టడీకి అనుమతించింది. అందువల్ల పోలీసులు గురువారం నుంచి మళ్లీ రవిని కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించడం మొదలుపెడతారు. ఇదంతా ఓకే.. కానీ అసలు సమస్య సాల్వ్ అవ్వలేదు. రవి అరెస్టు తర్వాత పైరసీ ఎక్కడా ఆగలేదు. కొత్తగా రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలూ ఎప్పట్లాగే పైరసీ అవుతున్నాయి. ఒక్క సినిమా కూడా పైరసీ అవ్వకుండా ఆగింది లేదు. మరి రవిని అరెస్టు చేసి పోలీసులు సాధించింది ఏంటి? అనే ప్రశ్న వస్తోంది. అసలు పైరసీ ఎందుకు ఆగట్లేదు అనేది మనం లోతుగా ఆలోచించాల్సిన విషయం. ఎందుకు అంటే.. రవి.. ఏ కొత్త సినిమానూ డైరెక్టుగా పైరసీ చెయ్యలేదు. అంటే.. థియేటర్‌కి వెళ్లి.. రహస్యంగా వీడియో రికార్డులు చెయ్యడం వంటివి రవి చెయ్యలేదు. అతను ఇతర పైరసీ సైట్ల నుంచి పైరసీ సినిమాల్ని తీసుకొని.. ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశాడు. అందువల్ల అసలు పైరసీ సైట్లు అలాగే ఉన్నాయి. వాటిని పోలీసులు బ్రేక్ చెయ్యలేకపోతున్నారు. రవి దొరకగానే.. అతనే పైరసీ కింగ్ అని చెప్పారు. కానీ.. అతను పైరసీ మాఫియాలో చిన్న పార్ట్ మాత్రమే. మనకు ఇంకో డౌట్ రావచ్చు. ఓటీటీలో సినిమాల్ని అతను పైరసీ చేసేవాడు కదా. ఇక ఇప్పుడు ఆ పైరసీ ఆగిపోయినట్లే కదా అని. అంత లేదు. ఆ పైరసీ కూడా ఆగలేదు. రవి ఏం చేసేవాడంటే.. ఆఖీఓ టెక్నాలజీని వాడేవాడు. దీని ద్వారా ఓటీటీ సినిమాలను ప్లే చేస్తూ.. స్క్రీన్ రికార్డ్ చేసేవాడు. అదే సమయంలో.. ఆడియో కూడా రికార్డ్ అయ్యేది. అలా రికార్డ్ అయిన సినిమాల్ని ఐబొమ్మ, బొప్పం వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేశాడు. రవి అరెస్టు అయిన తర్వాత కూడా ఓటీటీ సినిమాలు పైరసీ అవుతూనే ఉన్నాయి. చాలా మంది ఆఖీఓని వాడి.. పైరసీ చేస్తున్నారు. అంటే.. రవి అనే వ్యక్తి.. ఈ పైరసీ మాఫియాలో కింగ్ కాదు. అతని అరెస్టుతో పోలీసులు సాధించేది ఏమీ లేదని తేలిపోతోంది.

# సంపాదకీయం

## బాక్సైట్ తవ్వకాలు కార్పొరేట్లకే..

దేశంలో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నా, అవసరాల రీత్యా దేశం లోకి దిగుమతి అవుతున్నది. ముఖ్యంగా చైనా, రష్యా, యుఎఇ, ఇతర దేశాల నుంచి బాక్సైట్ లేదా అల్యూమినా దిగుమతి జరుగుతున్నది. ఫలితంగా దేశ పరిశ్రమాధిపతులు తమ లాభాలు తగ్గుతాయని ఆందోళన చెందుతున్నారు. ఆ ఆందోళనలో భాగమే, దేశీయ పరిశ్రమలను కాపాడాలంటూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మినరల్ ఇండస్ట్రీస్ (ఫెమి) కేంద్ర ఆర్థిక శాఖను కోరింది. 2025- 26 ఆర్థిక సంవత్సరం అల్యూ మినియం డిమాండ్‌లో 55% దిగుమతులతోనే భర్తీ అయ్యే పరిస్థితి ఉన్నట్లు ఆర్థిక శాఖకు తెలిపింది. ప్రాథమిక అల్యూమినియంతోపాటు అల్యూమినియం డేన్ స్ట్రీమ్ ఉత్పత్తుల (షీట్లు, ఫాయిల్స్, రాడ్లు) దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 7.5% నుంచి 15% సుంకం విధించాలని ఆర్థిక శాఖను కోరింది. అల్యూమినియం సెకండరీ మాన్యుఫ్యాక్టర్స్ అసోషియేషన్ (ఎఎస్ ఎంఎ) మాత్రం ప్రైమరీ అల్యూమినాపై దిగుమతి సుంకాన్ని తగ్గించాలని కోరింది. భారతదేశంలో బాక్సైట్ అపారంగా ఉంది. 3 వేల మిలియన్ టన్నుల నిల్వలతో, ప్రపంచంలోనే ఎక్కువ నిల్వలు ఉన్న దేశాల్లో 5వ స్థానంలో ఉంది. ఒడిశా, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, గుజరాత్ మొదలైన రాష్ట్రాల్లో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నాయి. ఒడిశా రాష్ట్రంలోనే 51% పైగా బాక్సైట్ ఉంది. అల్యూమినియం ఉత్పత్తిలో బాక్సైట్ కీలకం. బాక్సైట్ నుంచి అల్యూమినా ముడి పదార్థం తయారు అవుతుంది. అల్యూమినా ద్వారా అల్యూమినియం తయారు చేస్తారు. భారత దేశంలో తయారయ్యే ఉత్పత్తిలో దాదాపు 40% అమెరికాకు ఎగుమతి జరుగుతున్నది. భారతదేశ అల్యూమినియం అమెరికాకు అగ్ర మార్కెట్ ఉంది. 2023లో భారత అల్యూమినియం మార్కెట్ విలువ 11.29 మిలియన్ల అమెరికా డాలర్లు. ఇది భారత జిడిపిలో 2% గా ఉంది. అల్యూమినియంకు ప్రపంచంలో మంచి డిమాండ్ ఉంది. దీన్ని విమానాల తయారీలోనూ, పరిశ్రమలు, ప్యాక్ జింగ్, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్ వంటి వాటి తయారీలో వాడతారు. బాక్సైట్‌ను ప్రధానంగా ఆస్ట్రేలియా, చైనా, గినియా, బ్రెజిల్, భారత్ దేశాలతోపాటు ఇండోనేషియా, రష్యా, జమైకా, కజకిస్తాన్, వియత్నాం తదితర దేశాలు ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచంలో ఆల్కొవా, రియో టెంట్, హైడ్రా, ఎస్ఎంబి విన్నింగ్ కన్సార్టియం, అల్యూమినియం కార్పొరేషన్ ఆఫ్ చైనా, కంపెనీ డెస్ బాక్సైట్ గినియా, భారత్ అల్యూమినియం కంపెనీ, రామిన్ మైనింగ్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లు పెద్ద మైనింగ్ కంపెనీలు. భారతదేశంలో హిందూస్తాన్ అల్యూమినియం కంపెనీ, వేదాంత లిమిటెడ్, ఇండియా ఫాయిల్స్ లిమిటెడ్, సచేటా మెటల్స్, జిందాల్ అల్యూమినియం, నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్, భారత్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్, మద్రాస్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్, ఇండియన్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్, సెంచరీ ఎక్స్ ట్రూషన్స్ లిమిటెడ్ అల్యూమినియం కంపెనీలు ఉత్పత్తి కంపెనీలుగా ఉన్నాయి. అల్యూమినియం ధరలు బాగా పెరగడంతో ప్రపంచ కంపెనీలతో పాటు, భారత కంపెనీలకు పెద్ద ఎత్తున లాభాలు వస్తున్నాయి. ఆదిత్య బిర్లాకు చెందిన ఫ్లాగ్ షిప్ మెటల్ కంపెనీ ప్రపంచం లోనే అతిపెద్ద అల్యూమినియం కంపెనీల్లో ఒకటి. దీని ఆదాయం 28 బిలియన్ డాలర్లుగా ఉంది. కాఫర్, స్పెషాల్టీ అల్యూమినా లో కూడా ఈ కంపెనీ బలంగా ఉంది. పది దేశాల్లో 48 ఫ్యాక్టరీలు కలిగి ఉంది. గత మూడు సంవత్సరాల్లో దీని అమ్మకాలు 69 శాతానికిపెరిగి లాభాలు 4.1% ఉన్నాయి. వేదాంత అనుబంధ సంస్థ అయిన వేదాంత అల్యూమినియం భారత్ అతిపెద్ద, ప్రపంచంలో టాప్ అల్యూమినియం కంపెనీల్లో ఉంది. 2025లో భారత్ మొత్తం అల్యూమినియం ఉత్పత్తిలో సగం ఉత్పత్తి దీని నుంచే ఉంది. ఆ సంవత్సరం 2.42 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేసింది. గత మూడు సంవత్సరాల్లో అమ్మకాలు 4.8% పెరిగాయి. నాల్కొ- ఇది నవరత్న హెూదా కలిగిన ప్రభుత్వ కంపెనీ. బాక్సైట్ మైనింగ్, అల్యూమినా, అల్యూమినియంకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. దీని బాక్సైట్ కెపాసిటీ సామర్థ్యం ఏడాదికి 68 లక్షల టన్నులుగా ఉంది. అల్యూమినా సామర్థ్యం 21 లక్షల టన్నులుగా ఉంది. 2025లో దీని నికర లాభం 158% పెరిగి రూ. 52,679 కోట్లకు చేరిందని, సంపద 1,67,876 కోట్లకు పెరిగింది. దేశంలో బాక్సైట్ నిక్షేపాలు ఉన్నా, అవసరాల రీత్యా దేశం లోకి దిగుమతి అవుతున్నది. ముఖ్యంగా చైనా, రష్యా, యుఎఇ, ఇతర దేశాల నుంచి బాక్సైట్ లేదా అల్యూమినా దిగుమతి జరుగుతున్న ది. ఫలితంగా దేశ పరిశ్రమాధిపతులు తమ లాభాలు తగ్గుతాయని ఆందోళన చెందుతు న్నారు. ఆ ఆందోళనలో భాగమే, దేశీయ పరిశ్రమలను కాపాడాలంటూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మినరల్ ఇండస్ట్రీస్ (ఫెమి) కేంద్ర ఆర్థిక శాఖను కోరింది. 2025- 26 ఆర్థిక సంవత్సరం అల్యూమినియం డిమాండ్‌లో 55% దిగుమతులతోనే భర్తీ అయ్యే పరిస్థితి ఉన్నట్లు ఆర్థిక శాఖకు తెలిపింది. ప్రాథమిక అల్యూమినియంతోపాటు అల్యూమినియం డేన్ స్ట్రీమ్ ఉత్పత్తుల (షీట్లు, ఫాయిల్స్, రాడ్లు) దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 7.5% నుంచి 15% సుంకం విధించాలని ఆర్థిక శాఖను కోరింది. అల్యూమినియం సెకండరీ మాన్యుఫ్యాక్టర్స్ అసోషియేషన్ (ఎఎస్ ఎంఎ) మాత్రం ప్రైమరీ అల్యూమినాపై దిగుమతి సుంకాన్ని తగ్గించాలని కోరింది. దేశంలో అల్యూమినియం ధరల స్థిరీకరించడానికి, అధిక ఇన్‌పుట్ ఖర్చులతో ఇబ్బందిపడుతున్న దిగువ స్థాయి పరిశ్రమలకు అవసరమైన ఉపశమనం అందించడానికి ప్రైమరీ అల్యూమినాపై దిగుమతి సుంకాన్ని తగ్గించమని తెలిపింది. ఇది బడా పరిశ్రమలు, చిన్న పరిశ్రమల మధ్య ఉన్న వైరుధ్యాన్ని తెలియ చేస్తున్నది. బడా పరిశ్రమల వల్ల చిన్న పరిశ్రమలు నష్ట పోతున్న విషయాన్ని ఇది పరోక్షంగా తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో 600 మిలియన్ టన్నుల బాక్సైట్ ఉంది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం దేశం మొత్తం నిల్వల్లో ఇది 21%. ఇందులో విశాఖపట్నం తూర్పు కనుముల్లోనే ఎక్కువగా ఉంది. 2000 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ పాలనలో రాష్ట్రంలోని బాక్సైట్ వనరులను బయటకు తీసేందుకు ప్రణాళికలు రూపొందించింది. అప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గిరిజన ప్రజల భూహక్కులను, షెడ్యూల్డ్ ప్రాంతం లో రాజ్యాంగ రక్షణను నియంత్రించే చట్టాలకు సవరణలు చేయడానికి పూనుకుని, గిరిజనులు, గిరిజన సంఘాల తీవ్ర వ్యతిరేకత వల్ల ఆ ప్రయత్నాలను విరమించుకున్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం బాక్సైట్‌ను తవ్వే పనిని చేపట్టింది. 2005 లో జెఎస్‌డబ్లు హెచ్ఎల్‌తో, తదుపరి 2007లో రస్ ఆల్ క్లైమాతో ఒప్పందం కుదుర్చుకున్నది. 1997లో సుప్రీం కోర్టు సమతా తీర్పు ప్రకారం రాష్ట్రంలోని షెడ్యూల్డ్ ప్రాంతంలో గనులు లేదా పరిశ్రమలకోసం ఏ ప్రైవేట్ కంపెనీ భూమిని స్వాధీనం చేసుకోకుండా లేదా లీజుకు ఇవ్వకుండా నిరోధించడం వల్ల రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మోస పూరితంగా తవ్వకాలను చేపట్టింది. ప్రభుత్వ సంస్థ అయిన ఆం.ప్ర ఖనిజాభివృద్ధి (ఎపిఎండిసి) సంస్థ బాక్సైట్ ని తవ్వుతుంది. దాన్ని ప్రభుత్వం రస్ ఆల్ క్లైమాకి సరఫరా చేస్తుంది. ఆ సంస్థకు 11 వందల ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గిరిజనులు, ప్రజా సంఘాలు పెద్దఎత్తున ఆందోళన చేశాయి. ఆ నేపథ్యంలో ఎన్నికలు రావడంతో బాక్సైట్ తవ్వకాలు ఆగిపోయింది. వైసిపి ప్రభుత్వం 2020 డిసెంబర్ లో జిఒ 89 విడుదల చేసి, బాక్సైట్ తవ్వకాలు చేసేందుకు ప్రయత్నించగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నిరసనలు కొనసాగాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కన్నా చాలా తక్కువ బాక్సైట్ నిల్వలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో బాక్సైట్ అన్వేషణ కొనసాగుతున్నది. నేటి ఎపి కూటమి ప్రభుత్వం కూడా ఖనిజాల తవ్వకాలకు పారిశ్రామిక వేత్తలకు అనుమతులు ఇచ్చే ఆలోచన చేస్తున్నది. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యంగా ఒడిశా, గుజరాత్, జార?ండ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బహుళ జాతి సంస్థలు కూడా బాక్సైట్ తవ్వకాలు చేపట్టగా, స్థానికుల వ్యతిరేకత, పర్యావరణ అనుమతులు లేకపోవడం వల్ల కొన్ని ప్రాజెక్టులు ఆగిపోయాయి. మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల పరిరక్షణ చట్టానికి చేసిన సవరణలుద్వారా బహుళ జాతి సంస్థలు బాక్సైట్ తవ్వకాలకు అటవీ భూములు పొందే హక్కులు కల్పించింది.

# కవితా ఉద్యమ శిల్పి గరిమెళ్ళ

అయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు. తన కవితలతో ఎందరినో స్వాతంత్ర్య పోరాటం పట్ల కార్యోన్ముఖులను చేసిన మార్గ దర్శకుడు. ఎందరికో మార్గదర్శకు డైన పోరాట యోధుడు. పరాయి పీడనకు, పాలనకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి స్వేచ్ఛ, విముక్తి కోసం కలం పట్టి, గళమెత్తిన వీరసైనికుడు. ఇంకెందరిలోనో చైతన్య దీపాలను వెలిగించి, సత్యాగ్రహ బాట పట్టించిన స్ఫూర్తి ప్రదాత. నీతికీ నిజాయితీకి నిలువుటద్దం. దేశభక్తి గీతాలు రాసిన నేరానికి పలు మార్లు జైలు కెళ్ళినా, రాయడం మానని ధీరుడు. స్వాతంత్ర్యోద్యమంలో "వందే మాతరం" ఎలా నినాదంగా, ఉత్ప్రేరకంగా పని చేసిందో.. అలాగే ఆయన రాసిన "మా కొద్దీ తెల్ల దొరతనం" పాట ప్రతి తెలుగువారి నోటా మార్మోగింది. ఒక విప్లవ గీతమైంది. అలాంటి ప్రజాకవి గరిమెళ్ళ సత్యనారాయణ. తెలుగునాట జాతీయ కవిత్వానికి ఒరవడి పెట్టిన కవి ప్రముఖుడు గరిమెళ్ళ. సబర్మతీ ఆశ్రమంలో, గాంధీజీ ఈ పాటకు అనువాదము చేయించమని కోరినప్పుడు, ఇంగ్లీష్ లోకి అనువదించి టంగుటూరి ప్రకాశం పంతులు "స్వరాజ్యం" పత్రికలో ప్రచురించాడు. స్వాతంత్ర్యోద్యమ కవుల్లో గరిమెళ్ళ సత్యనారాయణది విశిష్ట, అగ్ర స్థానం. దేశభక్తి కవితలు వ్రాసి జైలుశిక్ష అనుభవించిన వారిలో ప్రథముడు గరిమెళ్ళ. అయన గేయాలు జాతీయ వీరరసంతో తొణికిస లాడుతూ పాఠక జనాన్ని ఉద్రూత లూగించాయి. 29 ఏళ్ళకే గేయాలు, రచనలు చేశాడు. స్వాతంత్ర్య పోరాటకాలంలో గరిమెళ్ళ గేయాలు బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజా హృదయంలోకి శరవేగంగా చొచ్చుకు పోయాయి. స్వరాజ్య గీతాలు, గేయాలు, వ్యాసాలు పదునైన ఛలోక్తులకు ఆయనకు ఆయనే సాటి. గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తా నుండి, విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా, ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకునిగా, ఆనంద వాణికి సంపాదకునిగా ఏ విధులు నిర్వర్తించినా, నిజాయితీకి నిర్భీతికి నీతికి ప్రతీకగా నిలిచాడు. అయన రాసిన "మా కొద్దీ తెల్ల దొరతనం" .... " అలాగే "దండాలు దండాలు భారత మాత" అనే గీతం కూడా ప్రజలను ఎంతగానో జాగృతం చేసి స్వాతంత్ర్య ఉద్యమంలోకి ఉరికే తెగువను కలగ జేసింది. నిజాయితీకి, నిర్భీతికి గరిమెళ్ళ మారుపేరుగా నిలిచాడు. మాకొద్దీ తెల్ల దొరతనం పాట ఆనాడు ప్రతి తెలుగు వాడి నోటా మారు మోగేది. ఆయనంత ప్రసిద్ధినొందిన జాతీయకవి ఆ రోజుల్లో మరొకరులేరు. గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలుక గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించాడు. తల్లి సూరమ్మ, తండ్రి వేంకట నరసింహం. గరిమెళ్ళ ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయ నగరం, మచిలీ పట్నం, రాజమహేంద్ర వరం మొదలైనచోట్ల ఉన్నత చదువులు చదివాడు. బి.ఏ. చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పని చేశాడు. ఆ తరువాత విజయ నగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశాడు. అయన స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేకపోయాడు. 1920 డిసెంబర్‌లో



కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో సహాయ నిరాకరణ తీర్మానం అమోదించ బడింది. ఆ వీరావేశంతో ఉద్యమంలోకి దూకిన గరిమెళ్ళ "మా కొద్దీ తెల్లదొరతనం" పాటను రాశాడు. పాట సత్యాగ్రహులకు గొప్ప తెగువను, ఉత్తేజాన్ని కలిగించింది. ఆనాటి రోజుల్లో రాజమండ్రిలో ఈ పాట నకలు కాపీలు ఒక్కొక్కటి బేడా ( 12 పైసలు) చొప్పున అమ్ముడు పోయేవట. ఆనోటా- ఈనోటా ఈ పాట గురించి ఆనాటి బ్రిటీషు కలెక్టరు బ్రేకన్ చెవినపడి ఆయన గరిమెళ్ళను పిలిపించి పాటను పూర్తిగా పాడమన్నాడట. గరిమెళ్ళ కేవలం రచయితే కాదు, గొప్ప గాయకుడు కూడా అయినందున తన కంచు కంఠంతో ఖంగున పాటలు కూడా పాడగా, గరెమెళ్ళ పాట విన్న బ్రిటీషు కలెక్టరు తెలుగుభాష తనకు రాకపోయి నప్పటికీ, ఈ పాటలో ఎంతటి మహత్తర శక్తి ఉందో, సామాన్య ప్రజల్ని సైతం ఎలా చైతన్య పరచ గలదో నేను ఊగించగల నన్నాడట. ఆ పాటను వ్రాసినందుకు గరిమెళ్ళకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. ఆ రోజుల్లో కాంగ్రెసు స్వచ్ఛంద సేవకులు ఖద్దరు దుస్తులు ధరించి, గాంధీటోపి పెట్టుకుని, బారులు తీరి మువ్వన్నెల జెండా ఎగర వేసుకుంటూ...మాకొద్దీ తెల్లదొరతనం- దేవమాకొద్దీ తెల్లదొరతనం అంటూఆకాశం దద్దరిల్లేలా పాడుతూ వీధుల్లో కవాతు చేసేవారట. శిక్షపూర్తి చేసుకుని జైలు నుంచి విడుదల అయిన గరిమెళ్ళ మళ్ళీ ప్రజల మధ్య గొంతెత్తి పాడసాగాడు. ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకో సాగాడు. ఇది చూసి ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వాధికారులు భయపడ్డారు. గరిమెళ్ళ బయట వుండటం ప్రభుత్వానికి మంచిది కాదని భావించి ఆయనను అరెస్టు చేశారు. కాకినాడ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచారు. మేజిస్ట్రేట్ రెండు సంవత్సరములు కఠిన కారాగార శిక్ష విధించాడు. గరిమెళ్ళ జైలులో వుండగా 1923 జనవరిలో ఆయన తండ్రి చనిపోయాడు. క్షమాపణ చెబితే విడుదల చేస్తామని చెప్పారట. కాని గరిమెళ్ళ క్షమాపణ చెప్పకుండా జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన. జైలు నుంచి విడుదల కాగానే ప్రజలు ఆయనకు ఎన్నోచోట్ల సన్మానాలు చేశారు. ఆయన జీవితంలో మధుర ఘట్టం ఇదొక్కటే. అప్పులు పెరగడంతో ఉన్న ఆస్తి అమ్మేసి అప్పులు తీర్చాడు. ఉద్యోగం వదిలేశాక కొంతకాలం ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా పనిచేశాడు. శ్రీ శారదా గ్రంథమాల స్థాపించి పద్దెనిమిది పుస్తకాలు అచ్చువేశాడు. అవి అమ్ముడు పోలేదు. ఆయన ఎక్కువగా రాజమండ్రి, విజయవాడ, మద్రాసులకు తిరుగుతూ వుండడంతో, పట్టించు కోక పోవడం వల్ల వాటిని చెదలు తినేశాయి. వాటి వల్ల కూడా కొంత నష్టం వచ్చింది. 1921లో గరిమెళ్ళ ' స్వరాజ్య గీతములు 'పుస్తకం వెలువడింది. 1923లో హరిజనుల పాటలు, 1926లో ఖండకావ్యములు, భక్తిగీతాలు, బాలగీతాలు మొదలైన రచనలు వెలువడ్డాయి. గరిమెళ్ళ చాలాసార్లు జైలు శిక్ష అనుభవించాడు. జైలులో వుండగా తమిళ, కన్నడ భాషలు నేర్చుకున్నాడు. తమిళ, కన్నడ గ్రంథాలను తెలుగులోకి అనువ దించాడు. ఆంగ్లంలో కూడా గరిమెళ్ళ కొన్ని రచనలు చేశాడు. ఆంగ్లం నుంచి కొన్ని గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. భోగరాజు పట్టాభిసీతారామయ్య ఆంగ్లంలో వ్రాసిన ' ది ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా' అనే గ్రంథాన్ని తెలుగులోకి అనువదించాడు. 1937లో చీనా-జపాన్ అనే పుస్తకాన్ని రచించారు. గరిమెళ్ళ జీవనోపాధి కోసం 1933లో మద్రాసు చేరుకున్నాడు. అక్కడ గృహలక్ష్మి పత్రిక సంపాదకుడుగా ఉద్యోగంలో చేరాడు. కొంతకాలం తరువాత అక్కడ మానివేసి ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకుడుగా చేరాడు. కొద్ది రోజులతర్వాత ఆంధ్రప్రభలో చేరాడు. కొంతకాలం ఆనందవాణికి సంపాదకుడుగా పనిచేశాడు. కొంతకాలం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా జీవనం సాగించాడు. స్వాతంత్ర్యానంతరం పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకో తగిన సహాయం లభించలేదు. దాంతో కొంతమంది మిత్రులు గరిమెళ్ళను ' మాకొద్దీ నల్ల దొరతనం ' అనే గేయం రాయమని అడిగారట. దేశ భక్తుడు, స్వాతంత్ర్య పిపాసి అయిన గరిమెళ్ళ అందుకు అంగీకరించలేదట. గరిమెళ్ళ పేదరికం అనుభవిస్తున్న రోజుల్లో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు కొంత సహాయ పడ్డాడు. వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులు ప్రతినెలా ఆయనకు ఆర్థిక సహాయం చేసేవాడు. వివిధ పత్రికలకు, ఆలిండియా రేడియోకి రచనలు చేసి కొంత గడిస్తున్నా ఆయన అవసరాలకు ఆ డబ్బు చాలలేదు. ఒకవైపు పేదరికం, మరోవైపు అనారోగ్యం ఆయనను బాగా దెబ్బతీశాయి. చివరిదశలో ఒక కన్ను పోయింది. పక్షవాతం వచ్చింది. దిక్కులేని పరిస్థితుల్లో కొంతకాలం యాచన మీద బ్రతికాడు. జీవిత చరమాంక దశలో దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన స్వగ్రామంలో మరణించాడు. పాలకుల తీరుపై పోరు సాగించిన యోధుడుగా గరిమెళ్ళ చరిత్రలో మిగిలి పోయాడు.

# ఆర్థిక అసమానతలు- వలసలు

మానవ వలసలు ఒక ప్రమాదకర అంతర్జాతీయ సమస్యగా రోజు రోజుకు ప్రపంచ మానవాళిని వేధిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా 2014 నుంచి నేటి వరకు కనీసం 70,000 మంది వలసదారులు తమ ప్రాణాలను కోల్పోయారని లేదా ఆచూకీ తెలియకుండా పోయిందని, వాస్తవానికి ఈ సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చని అధ్యయనాలు స్పష్టంగా చేస్తున్నాయి. ఒక్కొక్క వలసదారుల మరణాలు ఒక్కో కుటుంబానికి తీరని వ్యథను మిగిల్చిందని గమనించాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా పలు కారణాలతో మానవ వలసలు క్రమంగా పెరగడం రానున్న కాలంలో ఒక భయానక మానవీయ సంక్షోభంగా మారనుందని స్పష్టం చేస్తున్నారు. దేశాల మధ్య యుద్ధాలు, అంతర్గత ఘర్షనలు, విపత్తులు, వాతావరణ ప్రతికూల మార్పులు, నిరంకుశ పాలనలు, ఆహార అభద్రత, మానవీయ సంక్షోభాలు, ఆర్థిక అసమానతలు లాంటి పలు కారణాలు వలసదారుల సంక్షోభానికి ఆజ్యం పోస్తున్నాయి. 2023లో ప్రపంచ వ్యాప్తంగా వలసదారుల వేధనలు పెరగడం, వలసల వరదలు పారడం, వలసదారుల కన్నీటి తుఫానులు ప్రవహించడం చూసాం. ఇజ్రాయిల్ – పాలస్తీనా, ఉక్రెయిన్ – రష్యా యుద్ధాలు, బంగ్లాదేశ్‌లో అంతర్గత రాజకీయ సంక్షోభం, ప్రకృతి విపత్తులు, ఆకలి కేకలు లాంటి కారణాలతో మానవ వలసల వరదలు పారడం, ఇరుగు పొరుగు దేశాల్లోకి లేదా సురక్షిత ప్రాంతాల్లోకి శరణార్థులుగా చేరడం, యుద్ధాలు లేదా అల్లరులతో ప్రాణాలు అరచేతుల్లా పెట్టుకొని ఇండ్లు వదిలి వలసదారులు పట్టడం చూసాం. వలసదారుల శ్రమ శక్తి, నైపుణ్య లక్షణాలు, ఆవిష్కరణ ఆలోచనలు,, ఔత్సాహిక ప్రవృత్తులు నేటి సమాజానికి ఎంతో ఉపకరిస్తాయని మరువరాదు. వలసదారులతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక ప్రగతి కనిపిస్తుందని, వారికి అవకాశాలు కల్పిస్తే సమాజాభివృద్ధికి కూడా ఎంతగానో దోహదపడతారని తెలుసు కోవాలి. మిలియన్ల కొద్ది వలసదారుల తమ గృహాలను వదిలి ప్రాణాలు కాపాడుకోవడానికి పిల్లలతో సహా సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ ఇతర దేశాలు లేదా ప్రాంతాలకు పరుగులు తీయడాన్ని ఒక అమానవీయ చర్యగా భావించిన ఐరాస సభ్య దేశాలు 2000 నుంచి ప్రతి ఏట 18 డిసెంబర్ రోజుల " అంతర్జాతీయ వలసదారుల దినం లేదా ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వలసదారుల పట్ల మానవ హక్కుల ఉల్లంఘనలకు సమాధానాలు, వారి దయనీయ పేదరికాలు, సమ్మిళిత అభివృద్ధి ఆశయాలు, వలసదారుల పరిరక్షణ పాలసీలు, వారి భద్రత, వారి శాంతి సురక్షలు, మానవీయ హక్కుల కల్పనలు, ఆకలి చావులను అడ్డుకోవడం, గౌరవంగా జీవించే హక్కులను కల్పించడం, స్వేచ్ఛను కలిపించడం, వివక్ష కోరల్లో చిక్కడం, హింసల పాలు కావడం, క్రూర మానవ అక్రమ రవాణా వలలో చిక్కడం, వారి అభిప్రాయాలు/కన్నీళ్లకు విలువ లేక పోవడం లాంటివి పలు అంశాలను చర్చించి సరైన సమాధానాలు వెతకడానికి ఈ వేదికలు ఉపకరిస్తున్నాయి. అంతర్జాతీయ వలసదారుల దినం-2025 ఇతివృత్తంగా "నా విజయ గాథ : సంస్కృతి, అభివృద్ధి (మై గ్రేట్ స్టోరీ : కల్చర్స్ అండ్ డెవలప్మెంట్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. వలసదారుల కుటుంబాలను కాపాడడం, వారి సురక్షకు గొడుగులు పట్టడం మనందరి కనీస ధర్మం అని తెలుసుకోవాలి. వలసదారుల శ్రమ దోపిడీ ఒక ప్రధాన సమస్యగా మారడం విచారకరం. తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణ రంగం, వ్యవసాయరంగాలు, వ్యాపారాలు, నైపుణ్య రంగాల్లో బీహార్, యూపీ, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలకు చెందిన ప్రజలు వలసలు రావడం చూస్తున్నాం. నిస్సహాయ పరిస్థితుల్లో కుటుంబాలు లేదా వ్యక్తులు పలు కారణాలతో తమ గృహాలను వదిలి ఇతర దేశాలకు లేదా ప్రాంతాలకు వెళ్లడాన్ని మానవ వలసలుగా పిలుస్తారు. భారత్ లాంటి దేశాల్లో పని, ఆహార భద్రత, పేదరికం లాంటి కారణాలతో పట్టణాలు లేదా ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం చూస్తున్నాం. బలవంతంగా అయినా లేదా మరో దారి లేనపుడు వలసలు పెరుగుతున్నాయి. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, పర్యావరణ కారణాలతో భారతదేశం లో వలసలు కనిపిస్తున్నాయి. 2011 వివరాల ప్రకారం భారతదేశవ్యాప్తంగా 45.6 కోట్ల ప్రజలు ఇతర రాష్ట్రాలు లేదా ప్రాంతాలకు వలసలు వెళ్లారని, వీరిలో 54 శాతం మంది పట్టణాలకు వలసలు వెళ్లినట్లు తెలుస్తున్నది. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాల నుంచి దాదాపు 88 శాతం ఇతర రాష్ట్రాలకు వలసల వరదలు పారడం చూస్తున్నాం. వలసదారుల సమస్య ఫలితంగా పౌర సమాజంపై సానుకూల, ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక, జనాభాపరమైన, సామాజిక, పర్యావరణ కోణాల్లో పలు సమస్యలు లేదా అనుకూల ఫలితాలు గమనించవచ్చు. మానవ హక్కులను కోల్పోవడం, సామాజిక అభద్రత, కనీస అవసరాల కొరత, గౌరవమైనా పని దొరక్కపోవడం, వైద్య ఆరోగ్య అభద్రత, కనీస వేతనాలు దోరక్కపోవడం, మురికి కూపాల్లో జీవనాలు లాంటి పలు సమస్యలు వలసదారులు వేధిస్తున్నాయి. వలసదారులు మనలాంటి సాధారణ మానవులే అని, వారికి కూడా గౌరవంగా జీవించే హక్కు ఉంటుందని తెలుసుకొని వారిని నవ సమాజంలో భాగంగా చూసుకుందాం, మానవీయ విలువలను కాపాడుదాం.

## అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమమే ప్రభుత్వాల విధి

ఐక్యరాజ్య సమితి, ప్రపంచ దేశాలు ఆయా ప్రాంతాల్లోని జాతీయ, సంప్రదాయ, మతాల మరియు భాషాపరమైన మైనారిటీ ప్రజల హక్కులను పరిరక్షించాలని తెలుపుతూ, వారి గుర్తింపునకు అవసరమైన పరిస్థితులను కల్పించి వారిని ప్రోత్సహించ డానికి మైనారిటీ హక్కుల దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. మైనారిటీలను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి 18 డిసెంబర్ 1992న జాతీయ, సంప్రదాయ, మతాల మరియు భాషాపరమ్కెన మైనారిటీలకు చెందిన ప్రజల హక్కులపై డిక్లరేషన్‌ను ప్రతిపాదించింది. 1993 నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 18వ తేదీని మైనారిటీ హక్కుల దినోత్సవంగా జరుపు కుంటున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ (ఎన్.సి.ఎం) ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. భారత ప్రభుత్వం అల్ప సంఖ్యాక వర్గాల కోసం జాతీయ మైనారిటీ కమిషన్ చట్టం – 1992 ను రూపొందించింది. ఈ చట్టంలోని సెక్షన్ 2(సి) కింద భారత దేశంలో 6 మతాలను మైనారిటీలుగా గుర్తించారు.... ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జొరాస్ట్రియన్లు (పార్సీలు), అలాగే జైనులు (2014 జనవరి 17న కేంద్ర ప్రభుత్వం జైనులను మైనారిటీలుగా గుర్తించింది). భారతీయ రాజ్యాంగం మైనారిటీ అనే పదాన్ని నిర్వచించ నప్పటికీ, అది రాజ్యాంగ భద్రతలను మరియు మైనారిటీలకు ప్రాథమిక హక్కులను అందించింది. ఈ హక్కుల ప్రకారం...ఆర్టికల్ 29(1): భారత దేశంలో నివసిస్తున్న పౌరుల్లో ఏ వర్గం వారైనా తమ విశిష్ట భాష, సంస్కృతి, లిపిని కాపాడుకునే హక్కు కలిగి ఉంటారు. ఆర్టికల్ 29(2): రాజ్యం నిర్వహిస్తున్న లేదా రాజ్య ఆర్థిక సహాయం పొందుతున్న విద్యా సంస్థల్లో ప్రవేశాలను మత, జాతి, కుల, భాష ప్రాతిపదికన ఏ పౌరుడికి నిరాకరించ కూడదు. ఆర్టికల్ 30(2): అల్ప సంఖ్యాక వర్గాల నిర్వహణలోని విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం మంజూరు చేసే విషయంలో రాజ్యం ఎలాంటి వివక్ష చూపకూడదు. ఆర్టికల్ 347: ఏదైనా ఒక రాష్ట్రంలో మెజారిటీ సంఖ్యలో ఉన్న జనాభా తాము మాట్లాడే భాషను ఆ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సిందిగా రాష్ట్రపతిని కోరవచ్చు.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

**కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ...**
**సమస్యాత్మక గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**
**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం,డిసెంబర్17(సూర్యరేఖ)**జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.పెనుబల్లి మండలం చింతగూడెం ఏరుగట్ల లంకపల్లి కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.ఎన్నికల బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించారు.పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు.ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు.ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్



**ఖమ్మం,డిసెంబర్17(సూర్యరేఖ)** తల్లాడ మండల పరిధిలోని మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించి ఓటర్లకు మహిళలకు వికలాంగులకు వారి వారి ఓటు హక్కును వినియోగించుకోవటం వారికి సహాయ సహకారాలు ఎన్నికల సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది అందించాలని తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ) :** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు.ఈ కాలనీల్లో రూ.42 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణం పనులను డిఈ వినీల్ గౌడ్ఏఈ రాజ్ కుమార్,హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ సత్యనారాయణ కాలనీ వాసుల తో కలిసి పరిశీలించారు.తొందరలోనే సూర్యనగర్ నగర్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ ప్రసాద్, వి వెంకటేశ్వర్లు,కృష్ణ రెడ్డి,రాజేశ్వరి,ఉషన్న,మేకల రామ్ రెడ్డి శామీర్పేట్ హనుమంత్ రెడ్డి,రామలక్ష్మి,తుమ్మల దేవి రెడ్డి,రత్నం శంకర్ శాస్త్రి,శామీర్ పేట్ రాకేష్ రెడ్డి,దీక్షిత్,సంజీవ్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ బీమ్ సేన్, కంచమిది శ్రీనివాస్,లింగ రెడ్డి,బొడిగే మల్లేష్,వెంకటేష్,డీసీఎం పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాట ఫలితమే కార్మికులకు వేతనాలు



**ఖమ్మం,డిసెంబర్17(సూర్యరేఖ)** ఏఐటీయూసీ పోరాట ఫలితమే కల్లూరు మున్సిపాలిటీ ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు అందాయని ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలియజేశారు.బుధవారం మున్సిపాలిటీ కమిషనర్ రెండు నెలల వేతనాలు చెక్కును సమైక్య ద్వారా అందించేందుకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేము రాంబాబు నాయకులు మాట్లాడుతూ..ఆరు నెలల నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న సమయంలో పలు దఫాలుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయడంతో అధికార యంత్రాంగం స్పందించిందన్నారు.ఆరు నెలల పాటు వేతనాలు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయంపై స్పందించిన కమిషనర్ వేతనాలు అందజేశారని తెలియజేశారు.ఈ సందర్భంగా అనునిత్యం కార్మికులకు వెన్నంటి ఉన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్,మేనేజర్ మద్దిశెట్టి నాగేశ్వర రావు పట్టణ ప్రణాళిక అధికారి భాస్కర్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి సయ్యద్ వజీర్ మియా సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను సుధాకర్ యశోద,ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా వేము చార్లెస్ మోదుగు సీతమ్మ లక్కినేని ప్రవీణ్ అంజలి,కోశాధికారి కంభంపాటి ప్రకాష్,సోషల్ మీడియా ఇంచార్జ్ జినుగు మణిరాజ్,సభ్యులు జగదీష్,గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.42 లక్షలతో ఉప్పల్ సూర్యనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు.ఈ కాలనీల్లో 42 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను డి.ఈ.వినీల్ గౌడ్, ఏ.ఈ.రాజ్ కుమార్,హెచ్ ఎండబ్ల్యుఎస్ మేనేజర్ సత్యనారాయణకాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.తొందరలోనే సూర్యనగర్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్. ప్రసాద్ వి.వెంకటేశ్వర్లు కృష్ణరెడ్డి రాజేశ్వరి ఉషన్న మేకలరామ్ రెడ్డి శామీర్పేట్ హనుమంత్ రెడ్డి,రామలక్ష్మి,తుమ్మల దేవిరెడ్డి రత్నం శంకర్ శాస్త్రి,షమీర్పేట్ రాకేష్ రెడ్డి దీక్షిత్ సంజీవ్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,బీమ్ సేన్,కంచమిది శ్రీనివాస్,లింగరెడ్డి బొడిగే మల్లేష్ వెంకటేష్ డిసి ఎం పాల్గొన్నారు.


## అదనపు గదులు లేక చెట్ల కిందనే విద్యాబోధన

**చలికాలం ఆరు బయట ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు**



**నిజాంపేట,డిసెంబర్17(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులు లేక విద్యార్థులు చెట్ల కిందనే విద్యాబోధన అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన గదులకు నిధులు మంజూరై ప్రొసిడింగ్ లెటర్ రావడం దానికి సంబంధించిన కాంట్రాక్టర్ వచ్చి భూమి పూజ చేపట్టడం జరిగింది.అలాగే నూతన భవన పనులు ప్రారంభించేందుకు ఉన్న కాస్త పాతగా ఉన్నటువంటి రేకుల షెడ్లను కూలగొట్టడం జరిగింది.అంతలోనే బిఆర్ఎస్ అధికారం పోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉన్న కాస్త నిధులు విడుదల కాకపోవడంతో సదర్ కాంట్రాక్టర్ పనులు వదిలేసి వెళ్లిపోవడంతో గదులు లేక విద్యార్థులు చెట్ల కింద కూర్చునే పరిస్థితి ఏర్పడింది.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పాఠశాలకు అదనపు గదులు మంజూరయ్యేలా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు






**తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న రక్తదాన సేవలకు గుర్తింపు..**

**కామారెడ్డి,డిసెంబర్17(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుకు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ... తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24,2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని,దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## అభ్యర్థి ఓటమి కంటతడి పెట్టిన మహిళ..



**నిజాంపేట,డిసెంబర్17 (సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలో స్థానిక గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్ ఓడిపోయారు. దీంతో గ్రామానికి చెందిన దుబ్బవ్వ బుధవారం అతడిని పరామర్శించి కన్నీటి పర్వంతమయ్యారు.గ్రామ యువకుడు గెలిచినట్లయితే గ్రామాభివృద్ధికి సహకరించేవాడని గ్రామ ప్రజలంతా మాట ఇచ్చి ఓడించడం బాధాకరమన్నారు. ఓటర్లు కూడా డబ్బులకు ఆశపడి మంచి వ్యక్తిని గెలిపించుకోలేకపోయామంటూ బాధపడ్డారు.

## గాదరి కిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ):** బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు,ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురిలోనీ వారి నివాసంలో వారికి శాలువాతో సత్కరించి,భారీ కేక్ కట్ చేయించి బాణాసంచా కాల్చి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కొకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,ఫోటో బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరి యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు




**నిజాంపేట,డిసెంబర్17(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో బుధవారం గురుస్వాములు బజార్ రంజిత్ గౌడ్ కృష్ణమూర్తి యాదగౌడ్ ల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..41 రోజులు అయ్యప్ప స్వాములు కటోర ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని అయ్యప్ప స్వామి వారికి ధూప దీప,నైవేద్యాలను సమర్పించి ఇరుముడితో శబరియాత్ర బయలుదేరారు.ఆ హరిహర పుత్రుని అయ్యప్ప స్వామి కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు.అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి అయ్యప్ప స్వాములు అయ్యప్ప భజన సంకీర్తనలు ఆటపాటల మధ్య చిందులు వేస్తూ శోభయాత్రగా ఇరుముడితో శబరి కొండ హరిహరపుత్ర దర్శన భాగ్యం కొరకు బయలుదేరారు.స్వాముల శోభాయాత్రతో గ్రామంలో ఒక ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో దాతల సహకారంతో గ్రామంలో అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కంకణ బద్ధులం అవుతామన్నారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెద్ద పైడి నవీన్ రెడ్డి,వీరమల్లు బాలకృష్ణ నాయినివెంకటేశం కల్వకుంట సర్పంచ్ అందే కొండల్ రెడ్డి,బాల్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,రామచంద్రం,ధనంజయ,నరేష్ గౌడ్ కృష్ణ కాంత్ శ్రావణ్,సతీష్,హరి,నవీన్ గౌడ్,ప్రణయ్ గౌడ్,బాల్ నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి కిషోర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్



**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు,ఉస్మానియా ఉద్యమ కెరటం గాదరి కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణపురిలోని ఆయన నివాసంలో శాలువాతో సత్కరించి,భారీ కేక్ కట్ చేయించి బాణాసంచార కాల్చి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కొకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్,ఫోటో బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మాస్టర్స్ షార్ట్ పుట్ ఛాంపియన్ షిప్‌లో సత్తా చాటిన రామ్మోహన్



**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ) :** మణి కొండ బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు రామ్ మోహన్ గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ షార్ట్పుట్ చాంపియన్ షిప్ 2025 పోటీలలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించ డం జరిగినదని మణికొండ బాల్ బ్యాడ్మింటన్ ముఖ్య సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలియజేశారు.తద్వారా రాజస్థాన్ జైపూర్ లో జరుగబోయే 2026 నేషనల్స్ కు ఎంపిక కావడం సంతోషకరమని,ఆ నేషనల్స్ లో కూడా పథకాల పంట పండిస్తాడని ఆశభావం ప్రకటించారు.

## శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు..



**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ)** హబ్సిగూడ ఎన్జీఆర్ఐ వద్ద గల శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కించారు. సుమారు నాలుగు నెలల 20 రోజుల హుండి ఆదాయం రూ.4,42,330 వచ్చినట్లు దేవాదా యశాఖ అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ పర్యవేక్షకులు డి.రవి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కే.వెంకన్న ఆలయ ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీ లెక్కించా రు.కార్యక్రమంలో తుమ్మల దేవిరెడ్డి, ఈగ అంజ య్య,బిక్కుమల్ల అంజయ్యగుప్తా ,జి.రాజేశ్వరి ఎ.అమరేశ్వరి బి.రఘునాథ్ రెడ్డి, ధర్మ నాయక్ జి.రాఘవేంద్ర,జి.లక్ష్మారెడ్డి, ఏ.అంజయ్య ఆల య అర్చకులు గంభీరపురం రవీంద్రశర్మ సంతోష్ శర్మ,శ్రీకాంత్ శర్మ,భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

- ఎన్ఎస్ యూఐ నాయకులు కిషోర్ బండిరాల



**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ) :** నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని,అలాంటి కాలేజీలపై ఉక్కుపాదం మోపాలని ఉప్పల్ నియోజకవర్గం నాయకులు కిషోర్ బండిరాల విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం మేడ్చల్ జిల్లా డిఐఈఓ కిషన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్య ప్రతి పౌరుడి హక్కు అని విద్య వ్యాపారం చేసే పలు కాలేజీలో వివరాలను అందజేసినట్లు తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ,ఉప్పల్ ఈసీఐఎల్ లో పలు కార్పొరేట్ కాలేజీలు శ్రీ చైతన్య నారాయణ,విద్యాపీఠ్ విద్యాసంస్థలు విద్యార్థుల వద్ద లక్షల్లో ఫీజు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.అనుమతులు లేని కాలేజీలు విచ్చలవిడిగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయని అలాంటి కాలేజీల పై తక్షణమే విద్య చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వివిధ కోర్సులు పేరు చెప్పి అధిక మొత్తంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని,ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధం గా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్లో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాలపై కూడా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి అనుమతులు లేని నిబంధన పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వరి పరిశోధన సంస్థలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం




**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ)**భారతీయ వరి పరిశోదన సంస్థలో స్వచ్ఛత పక్వాడ కార్యక్ర మాన్ని నిర్వహించారు.అందులో భాగంగా స్థానిక పాఠశాల ఆదర్శ్ స్కూల్ నుంచి విద్యార్థివిద్యార్థిని లుకు స్వచ్ఛత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్దేశకులు డాక్టర్ ఆర్ఎం సుందరం మాట్లాడుతూ..ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం శుభ్రత గురించి అవగాహన కల్పించడమని వ్యర్థాలను ధనంగా మార్చే బావనను ప్రోత్సహించడం,వివిద రకాల వ్యర్థాలను సురక్షితంగా తొలగించడమన్నారు. సంస్థ నుంచి శాస్త్రవేత్తలు చిన్నబాబు నాయక్,జేసుదాసు,గోపి నావ్,జాగృతి,విజయ్ కుమార్,పాపారావు సువర్ణ రాణి,బసవరాజులు కలిసి ఈ కార్యక్రమాన్ని సమన్వయం రాజేంద్రనగర్ లోని ఆదర్శ్ స్కూల్ నుంచి 150 మంది పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలి

**అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో స్వాములంతా శబరియాత్రను ప్రశాంతంగా ముగించుకోవాలని అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి,రవీందర్ కుమార్ గురుస్వామి ఆకాంక్షించారు.బుధవారం అత్తాపూర్ నుంచి అయ్యప్ప స్వాములు శబరిమల సన్నిధానానికి రవీందర్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరారు.గురుస్వామి కరములతో ఇరుముడి ముఖ్య అతిథిగా అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి పూజలో పాల్గొని ఇరుముడిని కట్టుకున్నారు.ఈ ఇరుముడుల కార్యక్రమంలో ప్రశాంత్,జ్ఞానేశ్వర్,శ్రవణ్ కుమార్ రాహుల్,సుమిత్,నిఖిల్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ పుప్పాల కృష్ణమూర్తి,అత్తాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సులిగే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ వాసుల సమస్యపై సత్వరమే స్పందించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,డిసెంబర్17(సూర్యరేఖ) :** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ఈస్ట్ శ్రీనివాసపురం,రామ్ శంకర్ నగర్ కాలనీలలో జరుగుతున్న ఓపెన్ నాలా నిర్మాణ పనుల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లారు.నాలా ఎత్తు పెంచడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ప్రజలు తెలియజేయడంతో వెంటనే స్పందించిన అరుణ్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సంబంధిత డీఈ,ఏఈ సంబంధిత అధికారులతో మాట్లాడారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,పనులను తక్షణమే సరిదిద్దాలని,రోడ్డు ఎత్తుకు తగ్గట్టుగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా నాలాను నిర్మించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సౌకర్యార్థం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు.రామ్ శంకర్ నగర్ కాలనీలో గత కొంతకాలంగా వీధి దీపాలు వెలగడం లేదని,చీకటి కారణంగా మహిళలు,వృద్ధులు ఇబ్బందులు పడుతున్న విషయం స్థానికులు అరుణ్ దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులతో మాట్లాడి పాడైపోయిన పాత లైట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులో అనిల్,జగదీష్,మధు, రవితేజ,ఎల్వీ గౌడ్,నాగరాజ్ ప్రొఫెసర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి



**బెల్లంపల్లి,డిసెంబర్17(సూర్యరేఖ) :** బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు హాజరై మాట్లాడారు.రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.గతంలో మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రజక వృత్తిదారులకు ఉచిత విద్యుత్ మీటర్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.రజక వృత్తిదారుల సంఘం కోరిన మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో మోడ్రన్ దోబిగాట్లు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జీవో విడుదలైందని తెలిపారు.మునుగోడు ఉప ఎన్నికల్లో సంఘం డిమాండ్ చేయగా ప్రభుత్వం ప్రకటించిన పథకం మేరకు అర్బన్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా 141 మున్సిపాలిటీల్లో రూ.2 కోట్ల వ్యయంతో మోడ్రన్ దోబిగాట్లు నిర్మించేందుకు జీవో ఆర్‌టీ నెంబర్ 94 జారీ చేసినట్లు వివరించారు.జీవో ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో దోబిగాట్లు ఏర్పాటు చేసే వీలుందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.అలాగే 50 సంవత్సరాలు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని,జీవనోపాధి కోసం మోపెడ్ వాహనాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముష్కె చందర్,తోటపల్లి రమేష్,లావణ్య,శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ వరి పరిశోధనా సంస్థ హైదరాబాద్‌లో స్వచ్ఛతా పఖ్వాడా










**స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వాహణ**

**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ)** పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం.సుందరం అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి భారతీయ వరి పరిశోధనా సంస్థ హైదరాబాద్ రాజేంద్రనగర్ లో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం శుభ్రత,పారిశుద్ధ్యం ఆరోగ్యకరమైన పర్యావరణం పట్ల సంస్థ నిబద్ధతను మరింత బలపరిచింది.ఈ కార్యక్రమం సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం.సుందరం ఆంగ్లంలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించడంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతిజ్ఞ ద్వారా శుభ్రత, పౌర బాధ్యత,జాతీయ సంక్షేమం పట్ల తమ కట్టుబాటును పునరుద్ఘాటించేందుకు పాల్గొన్న వారిని ప్రేరేపించిందని తెలిపారు. శాస్త్రవేత్తలు సాంకేతిక పరిపాలనా సిబ్బంది సహాయక కాంట్రాక్టు ఉద్యోగులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సమూహంగా ప్రతిజ్ఞ చేసి ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలనే భావాన్ని ప్రతిభింభించినట్లు వివరించారు.ఈ పఖ్వాడా ప్రభుత్వ కార్యాలయాల లో పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛత గురించి అవగాహన కల్పించడానికి సహాయపడుతుంది.ప్రధాని మోదీ పిలుపునిచ్చిన పరిశుభ్రమైన పచ్చని ఆరోగ్యకరమైన దేశం కోసం మంత్రిత్వ శాఖ నిబద్ధతను బలోపేతం చేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పౌరుల లో స్వచ్ఛత పట్ల ఆసక్తిని పెంపొందించడానికి దేశాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శితాంశు కుమార్ హిందీలో స్వచ్ఛతా ప్రతిజ్ఞను నిర్వహించి,శుభ్రత,పౌర కర్తవ్యాల పట్ల సమస్త సిబ్బంది నిబద్ధతను మరొకసారి స్పష్టంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆలోచనాత్మకత,క్రమశిక్షణ,ప్రేరణను కలిగించి తమ వృత్తి,వ్యక్తిగత జీవితాలలో శుభ్రత,స్థిరత్వ సూత్రాలను పాటించేందుకు ఉత్సాహం నింపిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.చిన్నబాబు నాయక్ ఆయన బృందం తదితరులు పాల్గొన్నారు.

## దోమల సమస్యలకు పరిష్కారం చూపిన బీఆర్ఎస్ నాయకులు

**పర్యవేక్షించిన బీఆర్ఎస్ నాయకులు**



**మణికొండ,డిసెంబర్17(సూర్యరేఖ)** మణికొండలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్ అన్నారు.బుధవారం దోమల సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు.సంబంధిత మున్సిపల్ అధికార యంత్రాంగం కదలివచ్చి డ్రోన్ ద్వారా నెక్నాంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలపై దోమల మందు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించడం జరుగుతుందన్నారు. మంచినీరు రోడ్లువీధిదీపాలు,డ్రైనేజీ,పారిశుద్ధ్యంతో పాటు మరిన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్,యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్,స్పోర్ట్స్ విభాగపు అధ్యక్షుడు భాను చందర్,స్థానిక బిఆర్ఎస్ నాయకులు కందాడ ప్రవీణ్,ఎర్రోళ్ల నరేశ్,బండి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో మరుగుదొడ్ల నిర్మాణానికి వినతి..




**బెల్లంపల్లి,డిసెంబర్17(సూర్యరేఖ)** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ పదో వార్డుకు డివిజనల్ రైల్వే మేనేజర్ సికింద్రాబాద్ ఆర్.గోపాల్ క ృష? విచ్చేశారు. ఈ సందఠరేగా బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌కు నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో స్టేషన్ బయటి ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని పదో వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ కొక్కర చంద్రశేఖర్ కేసీఆర్ వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఆటో డ్రైవర్ల శాల సభ్యులు పాల్గొని డీఆర్ఎంను శాలతో సత్కరించారు.ప్రయాణికులకు మౌలిక వసతులు మెరుగుపర్చాలని కోరుతూ వినతి అందజేశారు.

# రాజేంద్రనగర్‌లో డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయం

**మైనార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం హిందూ డివిజన్ల విచ్ఛిన్నం**

**రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ భారీ ధర్నా**

**ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం....ఎంఐఎం పార్టీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ కుట్ర**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం**



**రాజేంద్రనగర్,డిసెంబర్17 (సూర్యరేఖ)** : రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన అత్యంత అస్తవ్యస్తంగా,రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్ల పునర్విభజనను నిరసిస్తూ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పొన్నమోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ,ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.?ధర్నాను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. హిందువులు అధికంగా నివసించే ప్రాంతాలను కావాలని మైనార్టీ ప్రాంతాలతో కలిపి,ఎంఐఎం పార్టీకి రాజకీయంగా లబ్ధి చేకూర్చేలా డివిజన్ల మ్యాపింగ్ చేశారన్నారు. కేవలం ఎంఐఎం అభ్యర్థులు జిహెచ్ఎంసి ఎన్నికల్లో సులభంగా గెలిచేలా తెరవెనుక చీకటి ఒప్పందాలు చేసుకుని ఈ విభజన ప్రక్రియను చేపట్టారని,నిబంధనలకు విరుద్ధంగా,ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా మైనార్టీ డివిజన్లను పెంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఈ అశాస్త్రీయ విభజనను నిలిపివేసి నిస్పక్షపాతంగా డివిజన్ల ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ ఇన్‌చార్జ్ వై.శ్రీధర్,చేవెళ్ల పార్లమెంట్ కన్వినర్ ఎన్.మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కొమురయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్,సాబాద విజయకుమార్ అడికే జనార్ధన్,వనిత దామోదర్ రెడ్డి,సరిత రెడ్డి అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ముంద్ర సంగీత అంబిక,సొల్కర్ రెడ్డి,రాజు పహిల్వాన్ డివిజన్ల అధ్యక్షులు గోదా పాండు యాదవ్,సూర్ రెడ్డి,వినయ్ రెడ్డి,సులిగే వెంకటేష్ రామారావు శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్ వెంకట్ రెడ్డి,రావుల జగన్,రాజశేకర్ రెడ్డి,నిఖిల్ మన్మోహన్ రెడ్డి వెంకటరమణ,రాంబాబు,గడ్డం నవీన్,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరితో సులభంగా మమేకమయ్యే సామర్థ్యం నితిన్ నబిన్ కుంది..



**బద్దం మహిపాల్ రెడ్డిహైద్రాబాద్,డిసెంబర్17(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు నితిన్ నబిన్ ను న్యూఢిల్లీలోని కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఆత్మీయంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా బద్దం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ...అందరితో సులభంగా మమేకమయ్యే సామర్థ్యం బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడైన నితిన్ నబిన్ కు ఉందని అన్నారు.బీజేవైఎం జాతీయ కార్యదర్శిగా ఉన్నప్పుడు,అప్పటి బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నితిన్ నబిన్ తో కలిసి పనిచేసే అవకాశం నాకు లభించిందన్నారు. ఆయన యువకుడు,చురుకైన,నిరాడంబరమైన మరియు దూరదృష్టి గల నాయకుడు అని,ఆ ఆశయాలే ఆయన్ని ఒక గొప్ప నాయకుడిగా నిలబెట్టాయన్నారు.ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో పార్టీ కొత్త శిఖరాలకు చేరుకోవడానికి సిద్ధంగా ఉందని మహిపాల్ రెడ్డి అన్నారు.

# సింగరేణి పరిరక్షణే ధ్యేయం

**నాయకుల ఐక్య పిలుపుతో ఉద్యమం ఉధృతం**

**కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**




**బెల్లంపల్లి,డిసెంబర్17(సూర్యరేఖ)** : సింగరేణి పరిరక్షణ కోసం 'సేవ్ సింగరేణి' పిలుపుతో తొమ్మిది కార్మిక సంఘాలు అక్టోబర్ నుంచి ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక (బెల్లంపల్లి రీజియన్) తెలిపింది.గనుల వేలంపాటలు నిలిపివేయాలని కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలుమార్లు సమావేశాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ ఐక్య పోరాటాలకు అన్ని కార్మిక సంఘాలు,నాయకులు ముందుకు వస్తే సింగరేణి పరిరక్షణ సాధ్యమవుతుందనే ఆశను నాయకులు వ్యక్తం చేశారు.చిన్న-పెద్ద భేదాలు విడిచిపెట్టి,నిజమైన ఐక్య ఉద్యమంతో కార్మిక వర్గ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మణుగూరు పీకే ఓపెన్‌కాస్ట్ రెండు,డిప్‌సైడ్ విస్తరణ బ్లాక్‌లను వేలంపాటల నుంచి మినహాయించి బేషరతుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన కార్మిక ఉద్యమం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి.మణి రామ్ సింగ్,ఎండీ చాంద్ పాషా,అంబాల మహేందర్,నీరేటి రాజన్న,ఎం.పోచమల్లు,గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో 'సరిహద్దులు' చూడొద్దు...' జీరో డిలే' విధానం పక్కాగా అమలు చేయాలి...

**వీసీ సజ్జనర్.**
**హైద్రాబాద్,డిసెంబర్17(సూర్యరేఖ)**
హైదరాబాద్ మహానగర పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ విషయంలో పోలీస్ స్టేషన్ల పరిధులు కమిషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని నగర సీపీ సజ్జనర్ ఐపీఎస్ అన్నారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్,రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఐపీఎస్ పాల్గొన్నారు.నగర భద్రత,ట్రాఫిక్ సమస్యలు నేరస్థుల కదలికలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నగర సీపీ సజ్జనర్ మాట్లాడుతూ. బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు నేరం జరిగిన వెంటనే స్పందించేందుకు'జీరో డిలే'విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆయన చెప్పారు.సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి,మరో కమిషనరేట్ పరిధిలోకి వెళ్తున్నారని ఉన్నతాధికారుల దృష్టికి క్షేత్రస్థాయి అధికారులు తీసుకువచ్చారు.పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో కింది స్థాయి సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలని నగర సీపీ సజ్జనర్ అన్నారు.నేరం ఎక్కడ జరిగినా,ఏ కమిషనరేట్ పరిధి అన్నది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలన్నారు. రౌడీషీటర్లు,పాత నేరస్తుల కదలికలపై మూడు కమిషనరేట్ల పోలీసులు ఉమ్మడి నిఘా ఉంచాలని ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలన్నారు.రౌడీ షీటర్లు,నేరస్థులు తరచుగా తమ నివాసాలను మారుస్తున్నారని,వారి



కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా పక్కా సమాచార మార్పిడి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.నేరాలతో పాటు నగరంలో ట్రాఫిక్ నిర్వహణపైనా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు. నగరంలోకి వచ్చే భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఈ వాహనాలు రోడ్లపైకి రాకుండా,నగరం వెలుపలే నిలువరించాలని అన్నారు.వారాంతాల్లో మందుబాబులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.వాహనదారుల పెండింగ్ చలానాల వసూలు కోసం మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో 'స్పెషల్ డ్రైవ్'లు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సరిహద్దు జంక్షన్ల వద్ద సిగ్నల్ టైమింగ్స్ విషయంలో రెండు కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు రియల్ టైమ్ గా సమన్వయంతో పనిచేయాలని,దీనివల్ల వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతాయని స్పష్టం చేశారు.హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల ట్రాఫిక్ సమస్యలు జటిలమవుతున్నాయని,ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమన్వయంతో అడుగులు వేయాలన్నారు"నేరస్తులకు సరిహద్దులు ఉండనప్పుడు,పోలీసులకు కూడా ఉండకూడదు. బాధితులకు తక్షణ న్యాయం అందించే 'జీరో డిలే' విధానమే మనకు ముఖ్యం అని,మూడు కమిషనరేట్లు వేరైనా మన లక్ష్యం 'సేఫ్ హైదరాబాద్' ఒక్కటేఅన్నారు. సాంకేతికతను వినియోగించుకుంటూ మూడు కమిషనరేట్ల పోలీసులు 'సింగిల్ ఫోర్స్'లా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టగలం.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదని నగర సీపీ శ్రీ వీసీ సజ్జనర్ ఐపీఎస్ హెచ్చరించారు.సైబరాబాద్ సీపీ శ్రీ అవినాష్ మహంతి,ఐపీఎస్ మాట్లాడుతూ..హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోందని ముఖ్యంగా ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ,నేరాల కట్టడికి మూడు కమిషనరేట్ల సమన్వయం అత్యవసరమని అన్నారు.అధునాతన సాంకేతికతను సీసీటీవీ నెట్‌వర్క్‌ను అనుసంధానించడం ద్వారా నేరస్తుల కదలికలను రియల్ టైమ్‌లో పసిగట్టవచ్చని అన్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు,ఐపీఎస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరంలో నేరాల నియంత్రణకు జాయింట్ టీమ్స్ ని ఏర్పాటు చేసి మూడు కమిషనరేట్లు సమన్వయంతో పని చేయాలన్నారు.పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంలోనూ,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలోనూ సమాచార మార్పిడి కీలకమని గుర్తు చేశారు.ఈ సమావేశంలో అదనపు సీపీ ఎం.శ్రీనివాసులు,జాయింట్ సీపీలు తఫ్సీర్ ఇక్బాల్,జోయల్ డెవిస్,గజరావు భూపాల్ తో పాటు మూడు కమిషనరేట్లకు చెందిన డీసీపీలు పాల్గొన్నారు.

## నర్వ గ్రామ సర్పంచ్ గా హన్మంత్ రెడ్డి విజయం



**నారాయణపేట, డిసెంబర్ 17 (సూర్యరేఖ):** నారాయణ పేట జిల్లా నర్వ మండల గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలలో భాగంగా నర్వ గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హనుమంత్ రెడ్డి 1581 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.తన సమీప స్వతంత్ర అభ్యర్థి వావిల నరేందర్ రెడ్డికి 595 ఓట్లు రాగా,బీజేపీ పార్టీ అభ్యర్థి వెంకటేశ్వర్ రెడ్డికి 561 ఓట్లు రాగా,స్వతంత్ర అభ్యర్థి కట్ట నరసింహులు కు 62 ఓట్లు వచ్చాయి.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా ఎన్నికైన హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ..నర్వ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,నర్వ గ్రామ ప్రజలు నన్నుసర్పం చ్ గా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నిత్యం గ్రామ ప్రజల మధ్య ఉంటూ,నర్వ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వం వార్డులకు న్యాయమైన మార్పులను తీసుకురావాలి

**వి.పాండుయాదవ్.హైద్రాబాద్,డిసెంబర్17 (సూర్యరేఖ)**ప్రతిష్టాత్మకంగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో నిర్మాణాత్మక మరియు అర్థవంతమైన చర్చ జరిగినందుకు కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు, అధికారులకు బిజెపి గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షుడు వి.పాండు యాదవ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వి.పాండు యాదవ్ మాట్లాడుతూ...నిర్ణయ ప్రక్రియలో పాల్గొన్న అధికారులు,రాజకీయ నాయకత్వం నిష్పాక్షికంగా వ్యవహరిస్తారని అందరికీ న్యాయం జరుగుతుందని హృదయపూర్వకంగా ఆశిస్తున్నానని అన్నారు. అలా చేయకపోతే,ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుందని,పన్నులు చెల్లించడం వంటి పౌర బాధ్యతలను నెరవేర్చడంలో ఆసక్తి లోపించవచ్చునాని హెచ్చరించారు.మన న్యాయవ్యవస్థపై కూడా నాకు పూర్తి నమ్మకం ఉందని,న్యాయం,సమానత్వం యొక్క విస్తృత ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఇటీవల



ప్రకటించిన వార్డులకు అవసరమైన మరియు న్యాయమైన మార్పులను తీసుకువస్తుందని విశ్వసిస్తున్నానని బిజెపి గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షుడు వి.పాండు యాదవ్ అన్నారు..

# పెద్దపులి వచ్చిందని చాటింపు

**కామారెడ్డి,డిసెంబర్17(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూర్ బీబీపేట దోమకొండ మాచారెడ్డి మండల పరిసరాల్లో పెద్దపులి సంచారం ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది.దీంతో గ్రామ ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆయా గ్రామాల సర్పంచులు ఊర్లలో దండోరా వేయిస్తున్నారు. అటవీశాఖ అధికారులు పులిజాడను గుర్తించేంతవరకు ప్రజలు తగు జాగ్రత్త ఉండాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో రాజంపేట మండలంలోని అడవి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఒక ప్రకటనలు తెలిపారు.కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి దోమకొండ అంబర్పేట పెద్ద మల్లారెడ్డి సంగమేశ్వర్ గ్రామాలలో పెద్దపులి సంచారిస్తూ 5 దూడలను పెద్దపులి చంపింది. పెద్దపులి సంచరిస్తున్న అందున రాజంపేట మండలంలోని ఫారెస్ట్ దగ్గర ఉన్న గ్రామాలు జంతువులను ఇంటి వద్దనే కట్టివేయాలని ఫారెస్ట్ ఏరియాలకు ఎవరు వెళ్ళకూడదని తెలిపారు. మండల ప్రజలు ఫారెస్ట్ అధికారులకు సహకరించాలని వారు కోరారు. ఎలాంటి ఆనవాళ్లు కనిపించిన అధికారులకు తెలియజేయాలని ఫారెస్ట్ అధికారులు ఎఫ్టీవో రామకృష్ణ ఎఫ్ఆర్ఓ రమేష్ డిఆర్ఓ శ్రీధర్ రావు తెలిపారు



## దామరగిద్ద మండల కాన్కుర్తి గ్రామం నూతన సర్పంచ్ గా అన్నికైన నరనోళ నారాయణని సన్మానించిన గ్రామస్తులు..



**దామరగిద్ద,డిసెంబర్17 (సూర్యరేఖ)**దామరగిద్ద మండల కాన్కుర్తి గ్రామం నూతన సర్పంచ్ గా అన్నికైన సందర్భంగా నరనోళ నారాయణని,అలాగే ఉపసర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా బొర్రా యశోద బసవరాజుని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు కమ్మరిగేరి ఏషికాలనీ సన్మానం చేసి హృదయ పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ అభిమానులు బొర్ర రాములు,బసవరాజు,కమ్మరిగేరి ఎల్లమ్మ,కమ్మరి గేరి లక్ష్మి,కమ్మరి గేరి జూన్ సెంపేరి, మొగులప్ప బసపల్లి అశోక్ కమ్మరి ఆశప్పలక్ష్మి, తదితురాలు పాల్గొన్నారు.

## మైలార్ దేవ్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు అందించిన గోదా పాండు యాదవ్




**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ) :** రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయుల వారి విజ్ఞప్తి మేరకు డివిజన్ ప్రెసిడెంట్ గోద పాండుయాదవ్ కోరిక మేరకు వారికి కుర్చీలు అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ...గురు బ్రహ్మ,గురు విష్ణు,గురు దేవో మహేశ్వర గురువులకు సేవ చేసుకోవడం సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని,తనకు ఈ అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.తమ డివిజన్ పరిధిలోని పాఠశాలలో విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకునే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.పాఠశాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని విజ్ఞప్తి చేశారు.పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చి బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని మరొకసారి వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రమేష్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయఢంకా మోగించిన మల్సూర్ తండా కాంగ్రెస్ యువకులు



**ఖమ్మం,డిసెంబర్17(సూర్యరేఖ) :** తల్లాడ మండల పరిధిలోని మల్సూర్ తండా గ్రామపంచాయతీ గత నాలుగు పర్యాయాలుగా సీపీఎం,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సర్పంచ్ గా పరిపాలించారు.ఈ కోటను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్ బద్దలు కొట్టారు.అనుచరులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భూక్య సౌందర్య గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేసి 103 ఓట్లతో ఎనిమిది వార్డు సభ్యులతో ఘనవిజయం సాధించి మల్సూర్ తాండ గ్రామపంచాయతీని అభివృద్ధిపదంలో ముందుకు నడిపిస్తానన్న నమ్మకంతో గ్రామ ప్రజలు ఆశీర్వదించారు.వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు సహకరించినటువంటి నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ గూగులోతు బాల నాయక్,జేబీఎం జిల్లా చైర్మన్ బానోత్ సైదేశ్వర రావు,భూక్యా శంకర్,బానోత్ శ్రీను నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని విజయ పదంలో నడిపించారు

# గ్రామానికి వెళ్లే దారిలో బీటీరోడ్డు గోతికి సిమెంటు మరమ్మతులు






పసుపుల గ్రామం సర్పంచ్ నర్మదా రవికుమార్ గౌడ్

**నారాయణపేట జిల్లా,డిసెంబర్17(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా,మరికల్ మండలం,పసుపుల గ్రామంలో బుధవారం నూతన సర్పంచ్ నర్మదా రవి కుమార్ గౌడ్ సమక్షంలో అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేయక ముందే, గ్రామానికి వెళ్లే దారికి సంబంధించిన బీటీ రోడ్డులో ఉన్నగోతికి నూతనంగ సిమెంట్ మరమ్మతులు చేపట్టారు.అనంతరం సర్పంచ్ నర్మద ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు అండగా ఉంటానని, పేదలకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందజేస్తానని,ప్రజల వెన్నంటే ఉండి, వారి కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానని గ్రామ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని, నన్ను గెలిపించి నందుకు వారి నమ్మకం వమ్ముచేయకుండా గ్రామ ప్రజలను నా కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని,వారికి ఏ కష్టం వచ్చిన అర్ధరాత్రిలో ప్రజలు నా ఇంటి తలుపు తట్టిన వారి సేవకురాలిగా వారికి అండగా నిలుస్తానని,వచ్చే ఐదు సంవత్సరాల కాలం లోపు పసుపుల గ్రామం రూపు రేఖలు మార్చేస్తానని సర్పంచ్ నర్మద తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్,బాలరాజ్ గౌడ్, నా రాయణ రాజు,చెన్నయ్య,తూకరాంవిజయరాజు,ఎం.రాజు, నరేందర్ గౌడ్,భానుచందర్, యుగంధర్ రవిగౌడ్ పెద్ద నరసింహులు,బాబు రావు,ఆనంద్ జోగు రాజు,సతీష్,గణేష్, నరేష్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

**నారాయణపేట,డిసెంబర్17(సూర్యరేఖ) :** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ మూడో విడత జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ బుధవారం కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. మూడో విడతలో జిల్లాలోని కృష్ణా మాగనూరు మక్తల్,నర్వ,ఊట్కూర్ మండలాల పరిధిలోని సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని తెలిపారు.ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను,కలెక్టరేట్ ఏవో శ్రీధర్,డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్,ఫణి కుమార్,నోడల్ అధికారి సాయిబాబా డీపీఆర్ ఆర్వో రషీద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# "రైతే రాజు - వ్యవసాయమే జీవనాధారం"





- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్

**నారాయణపేట,డిసెంబర్17(సూర్యరేఖ) :** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎక్లాస్పూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.లక్ష్మీపతి గౌడ్,న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసి క్యూటర్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ. వ్యవసాయం ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని,ఆహారం,ఆధునిక పద్ధతులు (సేంద్రీయ సహజ వ్యవసాయం) గురించి రైతులకు ప్రోత్సాహకాలు,ప్రభుత్వ విధానాల గురించి వివరించారు.రసాయన ఎరువులు పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి.ఇది మన ఆరోగ్యానికే కాదు,భూమికి మంచిది.మట్టి ఆరోగ్యం కాపాడుకోవడం,పంటల దిగుబడి పెంచడంలో ప్రకృతి వ్యవసాయం ఎంతో సహాయ పడుతుంది.సరైన మార్కెటింగ్ లేకపోవడం,ధరల హెచ్చుతగ్గులు రైతు లకు పెద్ద సమస్యలు. ప్రభుత్వ,ప్రైవేట్ సహకారంతో మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలి.భూ సార పరీక్షలు చేయించుకోవడం,పంటల బీమా గురించి తెలుసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చు.పాత పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.అధిక దిగుబడి నిచ్చే విత్తనాలు,డ్రిప్ ఇరిగేషన్ వంటివి నీటిని ఆదా చేస్తాయి.ప్రభుత్వ పథకాలైన ఫసల్ బీమా యోజన వంటివి రైతులకు అండగా నిలుస్తాయి. వాటి గురించి తెలుసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు కచ్చితంగా కలిగి ఉండాలి.నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు తెలిపారు.న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు.ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు.ప్రజలందరు సమానమే ఉన్న వాళ్లు,పేదవాళ్ళు అని తేడా లేదు,పేదరిక నిర్మూలనా,సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయి.జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయాన్ని పొందవచ్చు అన్నారు.చిన్న పిల్లలకు 18 ఇయర్స్ నిండక ముందే వారికీ పెళ్లిళ్లు చేస్తున్నారని తెలిపారు.అక్షరాస్యత చట్టపరమైన అవగాహన ముఖ్యంగా,సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు,బాల్య వివాహాలు బాల కార్మిక చట్టాలు,తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ,స్త్రీ,పురుష ఆధిక్యత మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.వరకట్న వేధింపులు,సఖి సెంటర్,వోల్డ్గే హోమ్,గవర్నమెంట్ నుంచి వచ్చే బెని ఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన,న్యాయపరమైన రక్షణ చట్టపరమైన అవగాహన,ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి,అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి,న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గౌడ్ (ఎక్లాస్పూర్ గ్రామ సర్పంచు) పీ.వెంకటేష్ (ఫీల్డ్ అ సిస్టెంట్),ఆశప్ప,పారాలీగల్ వారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీరివ్యూ మీటింగ్ లో పాల్గొన్న మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలోత్ నౌశిలాల్ నాయక్



**కామారెడ్డి,డిసెంబర్17(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ ముద్దుబిడ్డ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో రివ్యూ మీటింగ్ లో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలోత్ నౌ శిలాల్ నాయక్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ...స్థానిక ఎలక్షన్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు ఇవ్వాలని అన్నారని గెలిచిన ఓడిన ఎవరు బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో కష్టపడి కాంగ్రెస్ పార్టీ మీద ఇష్టపడి పని చేయాలని ఆమె ఆయా మండల అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.

## ప్రజలు ఆశీర్వదించారు.. వారికి అభివృద్ధి చేస్తా..

శీలం కోటేశ్వరి



**ఖమ్మం,డిసెంబర్17(సూర్యరేఖ):** కల్లూరు మండల పరిధిలోని ముచ్చవారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి శీలం కోటేశ్వరి గెలుపొందారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాఘమయి దయానంద్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి బుధవారం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిపై 69 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఈ సందర్భంగా కోటేశ్వరి మాట్లాడుతూ..తన విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ గ్రామ నాయకులు,కార్యకర్తలకు,వార్డు సభ్యులకు గ్రామ ప్రజలకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు.. స్పీకర్ సంచలన తీర్పు..




**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ)**తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ కీలక తీర్పునిచ్చారు.ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టివేశారు.ఎమ్మెల్యేలు టి.ప్రకాశ్గౌడ్,తెల్లం వెంకట్రావు,బండ్ల కృష్ణమోహన్రెడ్డి,గూడెం మహిపాల్రెడ్డి,అరికెపూడి గాంధీపై అనర్హత వేటు వేయడానికి స్పీకర్ నిరాకరించారు.పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ స్పష్టమైన తీర్పునిచ్చారు.పార్టీ ఫిరాయింపుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేసిన పిటిషన్లను స్పీకర్ కొట్టేశారు.దీంతో అనర్హత వేటు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఐదుగురు ఎమ్మెల్యేలకు భారీ ఊరట లభించినట్లైంది.కాగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ అంశంపై పలుమార్లు విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ తన నిర్ణయాన్ని బుధవారం ప్రకటించారు.ఇక,మిగిలిన వారిలో ముగ్గురు ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసులో గురువారం స్పీకర్ తీర్పును ప్రకటించనున్నారు. అనర్హత పిటిషన్ల కేసులో ఎల్లుండితో సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుంది.మరో ఇద్దరు ఎమ్మెల్యేలు దానం నాగేందర్,కడియం శ్రీహరిలను ఇంకా విచారించాల్సి ఉంది.వీరికి స్పీకర్ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ఎలాంటి రెస్పాన్స్ ఇవ్వలేదు.వీరి విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్గా మారింది.

# ప్రశాంత వాతావరణంలో మూడోవ దశ గ్రామ పంచాయతీ పోలింగ్



**88.22 శాతం పోలింగ్ నమోదు**

**ఉదయం 7 గంటల నుంచే ఓటర్ల రద్దీ**

**పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత**

**మందమర్రి,డిసెంబర్17(సూర్యరేఖ):** మందమర్రి మండల వ్యాప్తంగా బుధవారం జరిగిన మూడోవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. గొడవలు,ఉద్రిక్తతలు లేకుండా ప్రజాస్వామ్య పండుగలా సాగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు సాగింది.2 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముందుగా వార్డు అభ్యర్థుల అనంతరం సర్పంచ్ ఓట్ల లెక్కింపు చేపట్టారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు తెల్లవారుజామునే ఓటర్ల కదలికతో కిక్కిరిశాయి. ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉత్సాహంతో మహిళలు వృద్ధులు కూడా భారీగా పాల్గొన్నారు.ఎన్నికల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.సున్నిత



అత్యంత సున్నిత కేంద్రాల్లో అదనపు ఫోర్సు మోహరించడం,మొబైల్ టీములు పర్యటించడం వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. పోలింగ్ ముగిసిన వెంటనే అంచనా వేసిన ఫలితాలు వెలువడటం ప్రారంభమయ్యాయి మూడోవ దశలో విజయం సాధించిన అభ్యర్థుల శిబిరాల్లో ఆనందోల్లాసం నెలకొంది. మద్దతుదారుల నినాదాలు పూలదండలతో అభినందనలు సందడి చేశాయి. అధికారులు తీసుకున్న సమగ్ర చర్యలు పోలీసుల అప్రమత్తత ప్రజల సహకారంతో ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో మొత్తం 10 గ్రామ పంచాయతీలుండగా 5502 పురుషులు,5624 మహిళలు,ఇతరులతో కలిపి మొత్తంగా 11127 ఓటర్లు ఉండగా 9815 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 88.22 పోలింగ్ నమోదు అయ్యింది.ఎన్నికల ప్రక్రియ సరళిని జిల్లా అదనపు



కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ పరిశీలించారు.ఒక్క శంకర్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం కాగా మిగిలిన 9 గ్రామ పంచాయతీలలో బుధవారం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. మాసు శ్రీనివాస్ (బొక్కలగుట్ట) కాంగ్రెస్ భూక్యా బుజ్జి (పులిమడుగు) ఇండిపెండెంట్,ముత్యం రమ (అందుగులపేట) కాంగ్రెస్,బచ్చలి రాములు (సారంగపల్లి) ఇండిపెండెంట్,రాంటెంకి శ్రీలత (చిర్రకుంట) కాంగ్రెస్,నిండుగురి పున్నం (ఆదిల్ పేట) ఇండిపెండెంట్,సుంకరి దివ్య (మామిడి గట్టు) ఇండిపెండెంట్,పెంచాల మధు (పొన్నారం) బిఆర్ఎస్,సెగ్యం వెంకటేష్ (వెంకటాపూర్) బిఆర్ఎస్,పెరుమాండ్ల వెంకటేష్ (శంకర్ పల్లి) కాంగ్రెస్ లు సర్పంచ్ లుగా ఎన్నికయ్యారు. మొత్తంగా 4 కాంగ్రెస్,4 ఇండిపెండెంట్,2 బిఆర్ఎస్ కైవసం చేసుకున్నాయి.

# స్వెటర్ల షెడ్ లోకి దూసుకెళ్లిన కారు.. ఒకరి మృతి,ఇద్దరికి తీవ్రగాయాలు

**రాజేంద్రనగర్,డిసెంబర్17(సూర్యరేఖ)**నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి దుర్గానగర్ లో బుధవారం తెల్లవారుజామున ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది.ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఒకరు మరణించగా,తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గానగర్ చౌరస్తాలో మధ్యప్రదేశ్ కు చెందిన ప్రభు మహారాజ్,సాధునాథ్,దీపక్ (25)లు ఓ షెడ్డును ఏర్పాటు చేసుకొని స్వెటర్లు విక్రయిస్తున్నారు.ఉదయం నుంచి రాత్రి వరకు వ్యాపారం చేసుకున్న అనంతరం అక్కడే వీరందరూ పడుకుంటారు.బుధవారం తెల్లవారు జామున ఇన్నోవాకారు (ఏపీ09 బీపీ9444) కాటేదాన్ నుంచి దుర్గానగర్ వైపు అతివేగంగా వెళుతుండగా అదుపుతప్పి స్వెటర్ల షెడ్ లోకి దూసుకువెళ్లింది.కారు అతివేగానికి షెడ్డు మొత్తం కూలిపోయి కారు రోడ్డు దాటి అవతలి వైపునకు వెళ్ళిపోయింది.అందులోనే నిద్రపోతున్న ప్రభు మహారాజ్,సాధునాథ్,దీపక్ (25)లపైకి వెళ్ళింది. దీంతో దీపక్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే



మృతి చెందాడు.ప్రభు మహారాజ్,సాధునాథ్,లకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను ఉస్మానియా దవాఖానకు తరలించారు.బాధితులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు.మృతి చెందిన దీపక్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది.ప్రమాదం జరగగానే ముగ్గురు పరారవ్వగా మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జనవరి 4న లఘు చిత్రాల ఆర్టిస్టులకు ఆదరణీయ సత్కారం

**ఆర్ఎస్ నంద కు కళాపూర్ణ బిరుదు ప్రదానం**

**షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్ ఫోరం అధ్యక్షులు కొండేల మారుతి**

**మంథని :** జనవరి 4న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలఘు చిత్రాల ఆర్టిస్టులకు, ప్రతిభావంతులకు ఆదరణీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిలో లఘు చిత్రాల ఆర్టిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్ ఫోరం అధ్యక్షులు కొండేల మారుతి తెలిపారు. బుధవారం పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్, మంథని విద్యార్థి యువత సమాధ్వర్యంలో లఘు చిత్రాల ఆర్టిస్టులు, డైరెక్టర్లు, పుర ప్రముఖులతో తెలుగు షార్ట్ ఫిల్మ్ కళాకారుల సత్కార సభ సన్నహాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఫోరం అధ్యక్షులు కొండేల మారుతి మాట్లాడుతూ హృదయాలను రంజింప చేసేది కళ, అందులో చిత్ర రంగం అగ్రగామిగా వెలుగుతోందన్నారు. ఐదు వందలకు పైగా లఘు చిత్రాలలో నటించి షార్ట్ ఫిల్మ్స్ బెస్ట్ ఆర్టిస్ట్ గా అభిమానం చూరగొన్న ఆర్ఎస్ నంద కు కళాపూర్ణ బిరుదు ప్రదానం చేస్తూ విశిష్ట పురస్కారం జరుపనున్నట్టు మారుతి తెలిపారు. జాగృతమైన కళాకారుల స్ఫూర్తి భావుటా గా తెలుగు షార్ట్ ఫిల్మ్ కళాకారుల సత్కార సభ కార్యక్రమాన్ని జనవరి 4న ఉదయం 10




గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిల్మ్ భవన్ లో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి దాదాపు రెండు వందల మూవీ మేకర్స్ పాల్గొనేలా ఆహ్వానాలు పంపుతున్నామన్నారు.ఈ సమావేశం లో ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు బొగోజు శ్రీనివాస్, ఎస్ ఎఫ్ మూవీ మేకర్స్ డైరెక్టర్ నారమల్ల కృష్ణ, ప్రయాకర్రావు సతీష్,పుప్పాల సతీష్, ఆకుల అజయ్, పుష్ప, మాచిడి రవితేజ గౌడ్,తాటి శ్రీనివాస్ గౌడ్, కుక్కడపు రవీందర్ లు పాల్గొన్నారు.

## ఆల్వీన్ కాలనీలో కూల్చివేతలు ఎమ్మెల్యేపై మండిపడుతున్న బాధితులు

**హైదరాబాద్ :** ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడిలానే వ్యవహరిస్తారని కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేశారు. నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి వెడల్పు లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న షాపులను, ఇండ్లను జిహెచ్ఎంసి అధికారులకు కూల్చివేస్తున్నారు. దీనితో అక్కడ ఉధృత వాతావరణం నెలకొంది. కనీసం తమకి ఖాళీ చేసే సమయం కూడా ఇవ్వకుండా వచ్చి కూల్చి వేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దగ్గరుండి మరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి కుల్చి వేస్తున్నారని ఆరోపించారు. కనీసం తమకు జిహెచ్ఎంసి నుండి నోటీసులు కూడా రాలేదని ఆరోపించారు. అభివృద్ధి పనులకు తాము ఆటంకం కలిగించమని కనీసం సమయం ఇవ్వకుండా కూల్చివేయడంపై విమర్శించారు తులసి వనం నుండి రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కావాల్సి ఉండగా కొందరి లబ్ధి కోసం వాటిని మార్చేసి పేదల ఇండ్లను కూల్చుకుంటూ వెడల్పు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారని విమర్శించారు. రేపు జరగబోయే ఓట్లలో ఏ ముఖం పెట్టుకొని తాము ఓటు వేయమని అడుగుతామని పేర్కొన్నారూ. కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారికి సైతం చూడకుండా కనీసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కమిషనర్ తో మాట్లాడి ఇల్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం కూడా ఇచ్చేలా కృషి చేయలేదని అన్నారు.

## ఓటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లోని ఓటింగ్ కేంద్రాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరిశీలించారు. చిన్నారులతో వచ్చిన మహిళలను ముందుగా ఓటు వేసేందుకు అనుమతించాలని పోలీసులకు సూచించారు. ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 174 గ్రామ సర్పంచ్ లకు ఎన్నికలు కాగ అందులో 10 ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. ప్రస్తుతం 163 సర్పంచులకు 1449 వార్డు సభ్యులకు ఓటింగ్ ప్రక్రియ నడుస్తునట్టు తెలిపారు. ఒంటిగంట వరకు ఒటింగ్ ప్రక్రియ ఉంటుంది. ఒంటిగంట లోపు క్యూలైన్ లో ఉన్న వారికి ఓటింగ్ వేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రెండు గంటలకు ఒట్ల లెక్కింపు ప్రారంభం. ముందుగా వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు తర్వాత సర్పంచ్ ఒట్ల లెక్కింపు అని తెలిపారు.

## ప్రశాంతంగా మూడవ విడత పోలింగ్

**జిల్లాలో మూడవ విడత పోలింగ్ శాతం 79.64**

**మొత్తం 1,71,920 ఓట్లలో పోలైన ఓట్లు 1,36,917**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**




**జగిత్యాల :** మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడవ విడత ఎన్నికల పోలింగ్ 79.64 శాతం నమోదు అయింది. జిల్లాలోని బుగ్గారం, ధర్మపురి, ఎండపెల్లి, గొల్లపెల్లి, పెగడపెల్లి, వెల్గటూర్మండలాల్లో బుధవారం పోలింగ్ నిర్వహించారు.6 మండలాల్లో కలిపి మొత్తం ఓట్లు 1,71,920 ఉండగా పోల్ 1,36,917 అయ్యాయి. 79.64 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..బుగ్గారం మండలంలో మొత్తం ఓటర్లు 17,347మంది ఉండగా, 13,496 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.8 శాతం నమోదు అయింది.ధర్మపురి మండలంలో మొత్తం ఓటర్లు 34,638మంది ఉండగా, 25,302 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 73.05 శాతం నమోదు అయింది.ఎండపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 22,825 మంది ఉండగా, 19,110 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.72 శాతం నమోదు అయింది.గొల్లపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 39,658 మంది ఉండగా, 32,065 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.85 శాతం నమోదు అయింది.పెగడపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 34,768 మంది ఉండగా27,855 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.12 శాతం నమోదు అయింది.వెల్గటూర్ మండలంలో మొత్తం ఓటర్లు 22,684 మంది ఉండగా, 19,089 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.15 శాతం నమోదు అయిందని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**జగిత్యాల :** జిల్లాలో 3వ దశ పోలింగ్‌లో భాగంగా ధర్మపురి మండలంలోని జైన, రాజారాం, రాయపట్నం గ్రామాలు, ఎం డపల్లి మండలంలోని రాజా రాంపల్లి, గుల్లకోట గ్రామాలు, పెగడపల్లి మండలంలోని నంచర్ల, బతికేపల్లి గ్రామాలు, అలాగే వెల్గటూర్ మరియు గొల్లపల్లి మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సెంటర్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్లు, సిబ్బంది హాజరు, మౌలిక సదుపాయాలు, భద్రతా చర్యలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, త్వరితగతిన పూర్తి అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆర్ ఓ అధికారులకు ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, నోడల్ ఆఫీసర్లు రఘువరన్, నరేష్, మదన్మోహన్, రేవంత్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జగిత్యాల డీఎస్పీ రఘు చందర్, సంబంధిత ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఎన్నికలు జరుగుతున్న ఇబ్రహీం నగర్, గొల్లపల్లి, బత్కపల్లి, నంచర్ల, గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

# బిజినెస్

## 600 బిలియన్ డాలర్ల తొలి సంపన్నుడిగా ఎలన్ మస్క్ రికార్డు



ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ మరిన్ని కొత్త రికార్డులతో ఎవ్వరికీ అందనంత ఎత్తుకు వెళ్తున్నారు. తాజాగా ప్రపంచంలోనే 600 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ.54.54 లక్షల కోట్లు) సంపద ఉన్న మొదటివ్యక్తిగా నిలిచారు. మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ స్టార్టప్ 800 బిలియన్ల డాలర్ల విలువతో ఐపీఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన సంపద భారీగా పుంజుకుంది. ఈ ఏడాది అక్టోబర్‌లోనే మొదటిసారిగా 500 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించిన మస్క్, వచ్చే ఏడాది ఐపీఓకు వస్తున్న స్పేస్‌ఎక్స్‌లో 42 శాతం వాటాను కలిగి ఉన్నట్టు రాయిటర్స్ పేర్కొంది. ఫోర్బ్స్ ప్రకారం, స్పేస్‌ఎక్స్ వాల్యుయేషన్ కారణంగా మస్క్ సంపద 168 బిలియన్ డాలర్లు పెరిగి 677 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ టెస్లాలో మస్క్‌కు దాదాపు 12 శాతం వాటా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు అమ్మకాలు తగ్గినప్పటికీ 13 శాతం పెరిగాయి. ఎలన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు పెరగడ్మతో ప్రపంచంలో ఏ ధనవంతుడు సాధించని స్థాయిలో సంపదను సంపాదించారు. ఫోర్బ్స్ వివరాల ప్రకారం, ఎలన్ మస్క్ తర్వాత ప్రపంచ సంపన్నుల్లో ఒరాకిల్ ఫౌండర్ ల్యారీ ఎలిసన్ 400 బిలియన్ డాలర్ల మార్కును తాకారు. ఆ తర్వాత ఆయన సంపద క్షీణించింది. ప్రస్తుతం ఆయన సంప్ద 265 బిలియన్ డాలర్ల వద్ద ఉంది.

## ఫ్లిప్‌కార్ట్‌లో గెలాక్సీ డేస్ సేల్‌ను ప్రకటించిన శాంసంగ్



ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ శాంసంగ్ మొదటిసారి గెలాక్సీ డేస్ సేల్‌ను తీసుకొచ్చింది. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభించిన ఈ సేల్‌లో భాగంగా కంపెనీ తన స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లపై భారీ రాయితీలు, ప్రయోజనాలు అందిస్తున్నట్టు తెలిపింది. ఈ సేల్ డిసెంబర్ 16-18 మధ్య మూడు రోజులు మాత్రమే ఉంటుందని, ఇది కేవలం ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ-కామర్స్ యాప్, వెబ్‌సైట్‌లో కస్టమర్లు అధిక ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, పెయిర్-అప్ డీల్స్, శాంసంగ్ కేర్ ప్లస్ ప్రయోజనాలు, రివార్డులను కూడా పొందవచ్చని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. రూ. 12,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై అధిక ఎక్స్ఛేంజ్ వాల్యూ పొందవచ్చు. అదనంగా, శాంసంగ్ పెయిర్-అప్ డీల్స్ కూడా తీసుకొచ్చింది. ఇందులో భాగంగా కస్టమర్లు అర్హత కలిగిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లతో కొనుగోలు చేసినప్పుడు గెలాక్సీ వేరబుల్స్, యాక్సెసరీలపై రూ. 5000 వరకు ఆదా చేసుకోవచ్చు. ఎంపిక చేసిన శాంసంగ్ ఫోన్‌లు, వేరబుల్స్‌తో పాటు టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌లపైనా డిస్కౌంట్‌లను పొందవచ్చు. కస్టమర్లు శాంసంగ్ కేర్ ప్లస్ ప్లాన్‌ను కూడా యాడ్ చేసుకోవచ్చు. ఈ ప్లాన్ అర్హత ఉన్న గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై ప్రమాదవశాత్తు, మరో రకంగా నష్టాలకు దీర్ఘకాలిక మద్దతును అందిస్తుంది.

# తొలిసారి రూ. 91 మార్కు తాకిన రూపాయి విలువ



గ్లోబల్ మార్కెట్ల ముందు భారత రూపాయి వెలవెలబోతోంది. ఇప్పటికే రికార్డు స్థాయి క్షీణతను చూసిన భారత కరెన్సీ రూపాయి, మంగళవారం మరింత పతనమైంది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ప్రస్తుత పరిణామాలే దేశీయ కరెన్సీ విలువ పడిపోవడానికి కారణమని ప్రభుత్వం రాజ్యసభలో పేర్కొంది. మంగళవారం ఓ దశలో దేశీయ కరెన్సీ అమెరికా డాలర్‌తో పోలిస్తే 36 పైసలు బలహీనపడి రూ. 91.14 వద్ద అత్యంత కనిష్ట స్థాయికి చేరింది. ఆ తర్వాత కొంత కోలుకున్నప్పటికీ, సాయంత్రం సమయానికి రూ. 90.94 వద్ద కొత్త కనిష్టానికి చేరింది. డాలర్ బలహీనత, అంతర్జాతీయ ముడి చమురు ధరలు భారీగా తగ్గడం కూడా దేశీయ కరెన్సీ పతనాన్ని ఆపలేకపోయాయని ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. గత 10 ట్రేడింగ్ సెషన్లలో రూపాయి డాలర్‌కు రూ. 90 నుంచి రూ. 91కి పడిపోయింది. కేవలం గత ఐదు సెషన్లలోనే రూపాయి డాలర్‌తో పోలిస్తే 1 శాతం క్షీణించింది. మంగళవారం ఈ అంశం రాజ్యసభలో ప్రస్తావనకు రావడంతో, దీనిపై ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య లోటు పెరగడం, విదేశీ పెట్టుబడిదారుల నుంచి బలహీనమైన మద్దతు, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందంలో జరుగుతున్న పరిణామాలు రూపాయి విలువ క్షీణతను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. కరెన్సీ విలువ క్షీణించడం ఎగుమతుల్లో పోటీని పెంచుతుంది. ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతున్నట్టే. మరోవైపు, విలువ క్షీణత దిగుమతి చేసుకున్న వస్తువుల ధరలను పెంచవచ్చు. అయితే, మారకపు రేటు క్షీణత దేశీయ ధరలపై చూపే మొత్తం ప్రభావం, అంతర్జాతీయ వస్తువుల ధరలు దేశీయ మార్కెట్‌కు ఎంతమేరకు వస్తాయనే దానిపై ఆధారపడి ఉంటుందని ఆయన వివరించారు. 2015లో రూపాయి అమెరికా డాలర్‌తో పోలిస్తే 4.5 శాతం, 2016లో 2.6 శాతం క్షీణించింది. ఆ తర్వాత 2017లో 6.4 శాతం పెరిగిందని డేటా చెబుతోంది. 2017 నుంచి రూపాయి విలువలో నిరంతర పతనం కొనసాగుతోంది. 2018లో 8.5 శాతం, 2019లో 2.3 శాతం, 2020లో 2.3 శాతం, 2021లో 1.7 శాతం, 2022లో 10.2 శాతం, 2023లో 0.6 శాతం, 2024లో 2.8 శాతం మేర పడిపోయిందని కేంద్ర మంత్రి చెప్పారు. మరోవైపు, భారతీయ ఈక్విటీ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మద్దతు లేకపోవడంతో పాటు బలహీన రూపాయి, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ వంటి అంశాలు నష్టాలకు కారణం. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 533.30 పాయింట్లు కుదేలై 84,679 వద్ద, నిఫ్టీ 167.20 పాయింట్లు క్షీణించి 25,860 వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఇండెక్స్‌లో టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, ఎంఅండ్ఎం, ఏషియన్ పెయింట్ షేర్లు లాభాలను దక్కించుకున్నాయి. యాక్సిస్ బ్యాంక్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రా సిమెంట్ స్టాక్స్ అధిక నష్టాలను నమోదు చేశాయి.

# వచ్చే ఏడాది భారత వృద్ధి 7.5 శాతం



వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థ 7.5 శాతం వృద్ధి సాధిస్తుందని యాక్సిస్ క్యాపిటల్ నివేదిక తెలిపింది. ఇండియా మార్కెట్ ఔట్‌లుక్-2026 పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం, వడ్డీ రేట్లను తగ్గించడం మూలంగా క్రెడిట్ వృద్ధి మరింత మెరుగుపడుతుందని, పెట్టుబడి, వినియోగానికి బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వం తన ఖర్చులను నియంత్రించడం కొనసాగిస్తున్నప్పటికీ, ఒత్తిడి మునుపటి కంటే తేలికగా ఉంటుంది. చౌకైన రుణాల వల్ల వ్యాపారాలు, వినియోగదారుల నుంచి రుణాలు తీసుకునే అవకాశాలు పెరుగుతాయి. తద్వారా ఖర్చు, పెట్టుబడులను పెంచుతుంది. అదే సమయంలో, సులభ వ్యాపార నిబంధనలు, లేబర్ కోడ్స్ మార్పులు, తక్కువ నియంత్రణ అడ్డంకులు వృద్ధికి తోడ్పడతాయని భావిస్తున్నారు. గత కొంత కాలంగా భారత్ 7 శాతం కంటే ఎక్కువగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో, దేశం దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యం ఇంకా ఎక్కువగా ఉందని నిపుణులు నమ్ముతున్నారు. వేగవంతమైన వృద్ధి ఉన్నప్పటికీ, ధరలు అదే స్థాయిలో పెరిగే అవకాశం లేదు. ఆర్థిక వ్యవస్థకు అనుకూలమైన ద్రవ్యోల్బణం 4 శాతానికి దగ్గరగా ఉంటుందని యాక్సిస్ బ్యాంక్ రీసెర్చ్ అంచనా వేసింది.

# ఐపీఎల్ వేలంలో రూ. 25 కోట్లు.. కట్ చేస్తే! అక్కడ డకౌట్



ఐపీఎల్-2026 మినీ వేలంలో ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను రూ. 25.20 కోట్ల భారీ ధరకు కోల్‌కతా నైట్‌రైడర్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా రికార్డు సృష్టించిన గ్రీన్.. వేలం ముగిసిన కొన్ని గంటల వ్యవధిలోనే తన పేలవ ప్రదర్శనతో అందరిని నిరాశపరిచాడు. ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ప్రారంభమైన మూడో టెస్టులో గ్రీన్ డకౌటయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గ్రీన్ తన పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. 2 బంతులు ఎదుర్కొని జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో బ్రైడన్ కార్స్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో నెటిజన్లు గ్రీన్‌పై సెటైర్లు వేస్తున్నారు. ఐపీఎల్‌లో కూడా ఇలానే ఆడుతావా? కేకేఆర్ భయపడుతోంది అంటూ పోస్ట్‌లు పెడుతున్నారు. గాయం కారణంగా గత ఐపీఎల్ సీజన్‌కు దూరంగా ఉన్న గ్రీన్.. ఈసారి కేకేఆర్ తరపున బరిలోకి దిగనున్నాడు. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్‌కు ఆడాడు. దాదాపు ఆరు నెలల తర్వాత పోటీ క్రికెట్‌లో తిరిగొచ్చిన గ్రీన్.. టెస్టుల్లో మాత్రం రాణించలేకపోతున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మాత్రం పర్వాలేదనిపిస్తున్నాడు. అయితే కామెరూన్ తనదైన రోజున ఒంటి చేత్తో జట్టును గెలిపించగలడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 8 వికెట్ల నష్టానికి 326 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్లలో అలెక్స్ క్యారీ(106) సూపర్ సెంచరీతో చెలరేగగా.. ఉస్మాన్ ఖవాజా(126 బంతుల్లో 82), ఇంగ్లిష్(32) రాణించారు. ప్రస్తుతం క్రీజులో మిచెల్ స్టార్క్(33), లియోన్(0) ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు పడగొట్టగా.. విల్ జాక్స్, బ్రైడన్ కార్స్ తలా రెండు వికెట్లు సాధించారు.

# స్పోర్ట్స్

## సౌతాఫ్రికాతో నాలుగో టీ20.. భారత తుది జట్టు ఇదే! అతడికి మరో ఛాన్స్



లక్నోలోని ఏకానా స్టేడియం వేదికగా సౌతాఫ్రికాతో నాలుగో టీ20లో తలపడేందుకు టీమిండియా సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ఇంకా క్లారిటీ లేదు. ధర్మశాల వేదికగా జరిగిన మూడో టీ20కు ముందు తన సన్నిహితుడొకరు ఆస్పత్రిపాలవడంతో వెంటనే అతడు ముంబైకి తిరిగి వెళ్లిపోయాడు. ఈ నాలుగో టీ20కు బుమ్రా అందుబాటులో ఉండవచ్చని దూబే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పినప్పటికి.. టీమ్ మెనెజ్‌మెంట్ మాత్రం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఒకవేళ బుమ్రా ఆడకపోతే హర్షిత్ రాణాను ప్లేయింగ్ ఎలెవన్‌లో కొనసాగించనున్నారు. గత మ్యాచ్‌లో బుమ్రా స్థానంలో వచ్చిన హర్షిత్ రాణా అద్భుతంగా రాణించాడు. క్వింటన్ డి కాక్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి కీలక వికెట్లు తీసి సఫారీలను దెబ్బ తీశాడు. టీమిండియా ఎటువంటి ప్రయోగాలు చేయకుండా గత మ్యాచ్ ఆడినే జట్టునే లక్నోలోనూ కొనసాగించనుంది. లక్నో వంటి పరిస్థితుల్లో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి జోడీ మరోసారి కీలకంగా మారనున్నారు. బుమ్రా అందుబాటులోకి వస్తే రాణాపై వేటు పడే అవకాశముంది. మరోవైపు సంజూ శాంసన్ ఈ మ్యాచ్‌కూ బెంచ్‌కే పరిమితమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. సౌతాఫ్రికా జట్టులో మరోసారి మార్పులు చోటు చేసుకునే అవకాశముంది. డేవిడ్ మిల్లర్ తిరిగి జట్టులోకి రానున్నాడు.

తుది జట్లు

దక్షిణాఫ్రికా: మార్క్‌రమ్ (కెప్టెన్ ), డికాక్, రిజా హెండ్రిక్స్, బ్రెవిస్, మిల్లర్, ఫెరిరా, యాన్సెన్, బాష్, జార్జ్ లిండే/కేశవ్, ఎంగిడీ, బార్ట్‌మన్.

భారత్

సూర్యకుమార్ (కెప్టెన్ ), అభిషేక్, శుభ్‌మన్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్, వరుణ్ చక్రవర్తి.

# ఆస్ట్రేలియాకు ఊహించని షాక్.. ఆఖరి నిమిషంలో!

ఆడిలైడ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న యాషెస్ మూడో టెస్టులో ఆస్ట్రేలియాకు ఊహించని షాక్ తగిలింది. ఈ మ్యాచ్ ఆరంభానికి ముందు స్టీవ్ స్మిత్ అనారోగ్యం బారిన పడ్డాడు. స్మిత్ 'వర్టిగో' (తల తిరగడం) వంటి లక్షణాలతో బాధపడుతుండటంతో ఆఖరి నిమిషంలో ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పుకొన్నాడు. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా ధ్రువీకరిచింది. స్మిత్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వికారం, తలతిరగడం వంటి లక్షణాలు అతడికి ఉన్నాయి. స్మిత్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నప్పటికీ, మ్యాచ్ సమయానికి పూర్తిస్థాయిలో కోలుకోలేకపోయారు. అతడిని ఆడించి రిస్క్ తీసుకుడదని మెనెజ్‌మెంట్ విశ్రాంతిని ఇచ్చింది. అతడు తిరిగి నాలుగో టెస్టు సమయానికి పూర్తిగా కోలుకునే ఛాన్స్ ఉంది అని క్రికెట్ ఆస్ట్రేలియా అధికారి ఒకరు మీడియాతో పేర్కొన్నాడు.

**అదరగొట్టిన ఉస్మాన్..**


ఇక స్మిత్ స్థానంలో వెటరన్ బ్యాటర్ ఉస్మాన్ ఖావాజాకు తుది జట్టులో చోటు దక్కింది. గత రెండు టెస్టుల్లో ఆడని ఖవాజా.. స్మిత్ స్థానంలో నాలుగో నంబర్ బ్యాటర్‌గా బరిలోకి దిగాడు. అయితే ఉస్మాన్ తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకున్నాడు.

మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ఓపెనర్లు వెనుదిరగడంతో ఖవాజా జట్టు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యతను తన భుజాన వేసుకున్నాడు. 120 బంతుల్లో 82 పరుగులు చేసి కీలక నాక్ ఆడాడు. 48 ఓవర్లు ముగిసే సరికి 5 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. ?కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తిరిగి జట్టులోకి రావడం ఆసీస్‌కు కాస్త ఊరటనిచ్చే అంశం.



**మూడో టెస్టుకు ఆసీస్ ప్లేయింగ్ ఎలెవన్**

జేక్ వెదరాల్డ్, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, ఉస్మాన్ ఖవాజా, కెమెరూన్ గ్రీన్, అలెక్స్ కేరీ, జోష్ ఇంగ్లిస్, పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్.



# కొందరు నాకు టికెట్ డబ్బులు కూడా పంపారు.. లెవన్ సినిమాపై నవీన్ చంద్ర

కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ నటిస్తోన్న కన్నడ ప్రాజెక్ట్ మార్క్. విజయ్ కార్తికేయ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో నవీన్ చంద్ర కీలక పాత్రలో నటిస్తున్నాడు. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఓ ఇంటర్వ్యూలో లెవన్ సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని షేర్ చేశాడు నవీన్ చంద్ర. లెవన్ అమెజాన్ ప్రైం వీడియోలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఊహించని విషయం జరిగిందన్నాడు. లెవన్ మూవీ ఓటీటీలో విడుదలైన తర్వాత జనాలు తనపై అమితమైన ప్రేమ చూపించారని అన్నాడు నవీన్ చంద్ర. ఈ ఇన్వెస్టిగేవ్ థ్రిల్లర్‌ను థియేటర్లలో చూడలేకపోయినందుకు కొందరు విచారం వ్యక్తం చేస్తూ తనకు టికెట్ డబ్బులు కూడా పంపారన్నాడు నవీన్ చంద్ర. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో రెయా హరి, శశాంక్, అభిరామి, దిలీపన్, రిత్విక, రవి వర్మ, కిరీటి దామరాజు కీలక పాత్రల్లో నటించారు. వరుస హత్యలు చేస్తున్న హంతకుడిని పట్టుకునే నేపథ్యంలో సాగే స్టోరీలో హంతకుడిని పట్టుకునే పోలీసాఫీసర్ పాత్రలో నవీన్ చంద్ర కనిపిస్తాడు. ట్విస్టులు, సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో నడిచే లెవన్‌పై మీరూ ఓ లుక్కేయండి మరి.




# రజినీకాంత్ జైలర్ 2 క్రేజీ టాక్.. కావాలయ్యా మ్యాజిక్‌ను నోరా ఫతేహి రిపీట్ చేయనుందా..?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న క్రేజీ సీక్వెల్ జైలర్ 2 కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. జైలర్‌లో తమన్నాపై వచ్చే నువ్ కావాలయ్యా సాంగ్ నెట్టింటిని ఓ ఊపు ఊపేసింది. జైలర్ 2లో కూడా ఈ సాంగ్ లైన్స్‌లోనే మరో పాట కూడా ఉండబోతుంది. బాలీవుడ్ భామ నోరా ఫతేహి స్పెషల్ సాంగ్‌లో మెరువనుంది. జైలర్ 2 స్పెషల్ సాంగ్‌ను ప్రస్తుతం చెన్నైలో షూట్ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. మరి కావాలయ్యా క్రేజ్, మ్యాజిక్‌ను సీక్వెల్‌లో తెరకెక్కిస్తున్న సాంగ్ రీక్రియేట్ చేస్తుందా..? అనేది ఆసక్తికరంగా మారింది. నోరా ఫతేహి డ్యాన్స్ అంటే ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ భామ సిల్వర్ స్క్రీన్‌పై ఎలా మెరువతుందో చూడాలి మరి. జైలర్ 2 ఇటీవలే గోవాలో షూటింగ్ జరుపుకోగా.. ఈ షెడ్యూల్‌లో విజయ్ సేతుపతిపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో నటిస్తున్నారని సమాచారం. మేకర్స్ నుంచి అఫీషియల్ అప్‌డేట్ రావాల్సి ఉంది. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించగా సీక్వెల్‌లో వారి పాత్రలు కొనసాగింపు ఉంటుందా..బీ? అనేది సస్పెన్స్ నెలకొంది.

# క్రేజీ లైనప్.. మరో బాలీవుడ్ ప్రాజెక్టులో తమన్నా



తెలుగు, తమిళం, హిందీతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా భాటియా. ఈ ఏడాది తెలుగులో ఓదెల 2 చిత్రంలో లీడ్ రోల్‌లో నటించిన తమన్నా.. హిందీ రైడ్ 2లో కామియో రోల్‌లో మెరిసింది. తాజాగా మరో హిందీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది తమన్నా. షాహిద్ కపూర్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఓ రోమియో చిత్రంలో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీలో తృప్తి డిమ్రి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. విక్రాంత్ మస్సే, దిశా పటాని, నానా పటేకర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. బిగ్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రం హిందీ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఓ రోమియో షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ భామ ఖాతాలో ఇప్పటికే నాలుగు హిందీ సినిమాలుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది మిల్కీ బ్యూటీ.





# లైన్‌లోకి టాప్ కంపెనీలు.. ఆదిసాయికుమార్ శంబాలపై పెరుగుతున్న హైప్

టాలీవుడ్ యాక్టర్ ఆదిసాయికుమార్ నటిస్తోన్న తాజా చిత్రం శంబాల ఈ చిత్రానికి ఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేం యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నాడు. అర్చనా అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. వివిధ ప్రాంతాల్లో ఈ చిత్రాన్ని టాప్ డిస్ట్రిబ్యూషన్ హౌస్‌లు పంపిణీ చేస్తున్నాయి. నైజాం ఏరియాలో ఈ చిత్రాన్ని మైత్రీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పీ విడుదల చేస్తుండగా.. ఆంధ్రప్రదేశ్, సీడెడ్ ఏరియాల్లో ఉషా పిక్చర్స్, విదేశీ మార్కెట్, కర్ణాటకలో మూన్‌షైన్ సినిమాస్, కుమార్ బెంగళూరు ఫిలిమ్స్ ఓవర్సీస్‌లో విడుదల చేయనున్నాయి. శంబాల చిత్రాన్ని టాప్ కంపెనీలు విడుదల చేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఈ చిత్రంలో లబ్బర్ పందు ఫేం స్వసిక, రవి వర్మ, మధునందన్, శివ కార్తీక్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా శంబాల ఓటీటీ పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహా దక్కించుకోగా.. తెలుగు శాటిలైట్ రైట్స్‌ను జీ దక్కించుకుంది. ఇప్పటికే ఆది సాయికుమార్ టీం షేర్ చేసిన శంబాల రషెస్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. సూపర్ న్యాచురల్ థ్రిల్స్, ఇలాంటి ప్రపంచాన్ని నిర్మించడం తొలిసారి.. స్టన్నింగ్ విజువల్స్, ఇంటెన్స్ స్టోరీ టెల్లింగ్, వీఎఫ్ఎక్స్ పార్ట్‌తో భారీగా స్థాయిలో రాబోతున్నాం.. అంటూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు మేకర్స్. ఈ మూవీని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్, అన్నభీమోజు, మహిధర్ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ రాబోతున్న ఈ మూవీలో ఆది జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నాడని సమాచారం. ఈ మూవీకి శ్రీమ్ మద్దూరి సంగీతం అందిస్తున్నారు

# టెక్నాలజీతో దారుణమైన ఫొటోలు.. షాక్‌లో శ్రీలీల

ప్రస్తుతం ఏఐ టెక్నాలజీ పలు రకాలుగా వినియోగంలోకి వచ్చేసింది. మిగతా విషయాల్లో ఏమో గానీ సినిమా వాళ్లకు మాత్రం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే కీర్తి సురేశ్ లాంటి హీరోయిన్లు.. దీని బారిన పడగా ఇప్పుడు శ్రీలీల కూడా తనకెదురైన అనుభవాన్ని బయటపెట్టింది. కొన్నింటిని చూసి చాలా డిస్టబ్ అయిపోయానని చెప్పింది. 'ఏఐ నాన్సెన్స్‌ని ఎవరూ సపోర్ట్ చేయొద్దని చేతులు జోడించి ప్రాధేయపడుతున్నా. టెక్నాలజీ వినియోగానికి ఓ పద్ధతి అంటూ ఉంది. ఇది మన జీవితాల్ని సులభతరం చేయడానికి. సంక్లిష్టం చేసుకోవడానికి కాదు. నా బిజీ షెడ్యూల్స్ వల్ల బయట జరిగే చాలా విషయాలు నాకు తెలియవు. అయితే ఓ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్స్. చాలావాటిని నేను లైట్ తీసుకుంటాను. కానీ ఇది మాత్రం నన్ను చాలా డిస్టబ్ చేసింది. నా తోటీ నటీనటులు కూడా ఇలాంటి వాటిని అనుభవించారు. కాబట్టి మాకు అండగా నిలబడాలని మిమ్మల్ని కోరుకుంటున్నారు. ఇకపై సంబంధిత అధికారులు ఈ విషయాన్ని చూసుకుంటారు' అని శ్రీలీల చెప్పుకొచ్చింది. అయితే రీసెంట్ టైంలో శ్రీలీల ఫొటోలని కొన్నింటిని ఏఐ టెక్నాలజీతో రూపొందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. వీటిని చూసిన నెటిజన్లు.. ఇవి నిజమే అని భ్రమపడుతున్నారు. షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే శ్రీలీల ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఈ హీరోయిన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్, పరాశక్తి అనే సినిమాల్లో నటిస్తోంది.





# ఒక్క ఫొటోతో సోషల్ మీడియా షేక్.. నివేథా థామస్ అందానికి నెటిజన్లు ఫిదా!

టాలీవుడ్‌లో సహజమైన నటనకు పెట్టింది పేరు నివేథా థామస్. 'నాని జెంటిల్‌మన్', 'నిన్ను కోరి', 'వకీల్ సాబ్', '35' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ మలయాళ కుట్టి సోషల్ మీడియాలో అంత యాక్టివ్‌గా ఉండకపోయినా.. అప్పుడప్పుడు పెట్టే పోస్టులు మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతుంటాయి. తాజాగా నివేథా తన సోషల్ మీడియా ఖాతాలో శారీలో ఒక సరికొత్త ఫొటోను షేర్ చేసింది. ఇందులో ఆమె లుక్ చాలా డిఫరెంట్‌గా, క్లాసీగా ఉంది. ఎప్పుడూ పద్ధతిగా కనిపించే నివేథా, ఈ ఫొటోలో కూడా ట్రెడిషనల్ లుక్‌లో అదరగొడుతుంది. ఈ ఫొటో చూసిన అభిమానులు "అందానికే అసూయ పుట్టేలా ఉంది", "నేచురల్ బ్యూటీ అంటే నీదే" అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేల సంఖ్యలో లైకులు, షేర్లు రావడంతో ఈ ఫొటో ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,